ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 14, మే 2025 16 పేజీలు



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

8వ పేజీలో...

## ప్రతి వారం పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


16 లో..





15వ పేజీలో...

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ పీవీ శ్రీనివాస్



6వ పేజీలో...

## ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

3,352 మందికి 3,117 మంది హాజరు






# సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగం

**-విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్**

**-కాళేశ్వరంలో రక్షణ ఏర్పాట్ల పరిశీలన**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సరస్వతి నదీ పుష్కర మహోత్స వాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24/7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు



అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం (విదీళినీ) మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి. సతీశ్ కుమార్,



తెలంగాణ రీజన్ ఎన్డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెండ్ దామోదర్ సింగ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం ఈఓ ఎస్.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతోనే అధిక లాభాలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత కరపత్రాలను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోర్లకింద ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలు, కూరగాయాలు, పూలు, మల్బారి, పలు రకాల ఉద్యాన పంటల సాగు చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణ పెంచాలని సాగుకు సంబందించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. జిల్లాలో 8వేల ఎకరాల్లో సాగు జరుగుతుందని రైతులు ఆయిల్‌ఫామ్ గెలల దిగుబడులు పొందుతూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతారన్నారు. ప్రతి రైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయాలు సాగుచేసుకోవాలన్నారు. కూరగాయాల సాగులో మెలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రెస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేపనూనె పిచికారి చేయడం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



# నేడే విశ్వసుందరీమణుల రామప్ప సందర్శన

**పర్యాటకులు, ప్రజలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ టీ.ఎస్ దివాకర్**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు నేడు సాయంత్రం 4:30 కి రామప్ప చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. నేడు దాదాపు 35 మంది సుందరీమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హోటల్ కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షి స్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు. ఎటువంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో వారికి కేటాయించిన పనులను పూర్తి చేశారని అన్నారు. సుందరీమణుల పర్యటన నేపథ్యంలో ఈ నెల 14న రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. భద్రత దృశ్య రామప్ప నుండి ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలు ఎగురవేయడం పూర్తిగా నిషేధించామని అన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పుష్కరాల కోసం భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు

**-పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతం చేయాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మసరస్వతి పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం రాత్రి



కలెక్టర్ స్వయంగా తాత్కాలిక బస్టాండ్, సరస్వతి విగ్రహం, విఐపి ఘాట్, భక్తులు పుష్కర స్నానాలు చేసే త్రివేణి సంగమ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మిగిలిన అన్ని పనులను బుధవారం వరకు పూర్తి స్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు సురక్షి తంగా స్నానాలు చేయగలిగేలా ఘాట్ వద్ద విద్యుత్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాల ను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. స్వచ్ఛ పుష్కరాలు కావాలని భక్తులు వినియోగించిన వ్యర్థాలను డస్ట్ ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని సూచించారు. వివిధ పనులకు ఉపయోగించిన తదుపరి మిగిలిన పనికిరాని వస్తువులను గ్రామ పంచాయతీ నిర్దేశించిన ప్రాంతాల్లో వేసి పరిశుభ్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఆర్డిఓ రవి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సేవే భగవంతుని సేవలా విధులు నిర్వర్తించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్త్ నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం పుష్కరాల బందోబస్త్ కు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజులు పాటు పుష్కరాల నిర్వహణ ఉంటుందని, పోలీసులు భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. భక్తుల



సేవే భగవంతుడు సేవగా భావించి విధులు నిర్వర్తించాలని, పుష్కరాల వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అలాగే సెక్టార్ ఇన్చార్జిలు తమ పరిధిలోని సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తూ రద్దీకి అనుగుణంగా అప్రమత్తంగా సమన్వయంతో విధులు నిర్వర్తించాలనీ పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎండాకాలం నేపద్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో తగినంత నీరు సేవించాలని అన్నారు. పోలీసు సేవలతో పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం డిఎస్పీ లు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, మోహన్, ప్రతాప్, మల్లారెడ్డి, మహదేవపూర్ సీఐ రాం చందర్ రావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరులో 7 ఇండ్లలో చోరీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13 :**



మణుగూరు మండలం పీవీ కాలనీలో సయ్యద్ నాసర్ పాషా క్వార్టర్‌లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ నెల 1న తన కుటుంబ సభ్యులతో కలిసి నాసర్ పాషా ఊరు వెళ్లి మంగళవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి దొంగలు ఎంసీ-316 క్వార్టర్ తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లో బీరువాల్లో ఉన్న రూ. 5వేల నగదుతో పాటు 15 తులాల వెండి వస్తువులు



కన్పించకపోవడంతో పోలీస్‌లకు పిర్యాదు ఇచ్చారు. దీంతో మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పక్కనే ఉన్న క్వార్టర్స్ ఎంసీ టైపు 321, 307, 304, 303, 302తో పాటు 287 క్వార్టర్లలోనూ దొంగలు చోరికి పాల్పడినట్లు పోలీస్‌లు గుర్తించారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి, ఫంగర్ ప్రింట్స్ సేకరించారు. ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ఏకంగా ఒకే రోజు 7 క్వార్టర్లలో చోరీ జరగడంతో పీవీ కాలనీ వాసులు భయపడిపోతున్నారు. రాత్రి వేళలో పోలీస్‌లు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కాలనీల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

# కూలీ పనిచేస్తుండగా విద్యుత్‌ఘాతానికి గురై మహిళ మృతి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో తాపీ కూలీ పని చేసుకుంటున్న ఒక మహిళ విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ఈ మేరకు ఉన్నాయి. ప్రకాశం జిల్లా పొదిళ్ళ మండలం చింతగోంపల్లి గ్రామానికి చెందిన పాలెపోగు గ్లోరి (25), భర్త దేవయ్యతో కలిసి గత మూడు వారాలుగా భద్రాచలం పట్టణంలోని తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్.ఆర్.నగర్‌లో గల తుర్కపల్లి వెంకటసుబ్బారావు (బిల్డర్) నిర్మాణ భవన



యజమాని వద్ద డబాపైన పిట్టగోడ కట్టేందులు మంగళవారం పనికి వచ్చింది. భర్త పాలెపోగు దేవయ్యతో కలిసి పాలెపోగు గ్లోరీ, మరొక మేస్త్రీ, హెల్పర్‌లతో కలిసి పిట్టగోడ ప్లాస్టింగ్ చేస్తున్న క్రమంలో 11కేవీ మెయిన్ లైన్ విద్యుత్ వైర్ తగలడంతో ఒక్కసారిగా అపస్మారక స్థితిలో పడి కోన ఊపిరితో ఉన్న గ్లోరిని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందిందని వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్సై రామకృష్ణ వెల్లడించారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# పలు డయాగ్నస్టిక్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్, డయాగ్నస్టిక్ సెంటర్‌లో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఆర్‌పీ చైతన్య, డిప్యూటీ డెమో మొహమ్మద్ ఫైజ్మోహియుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ సీ.హెచ్.శ్రీనివాస్‌లతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీ సమయంలో ఆసుపత్రి, డయాగ్నస్టిక్ సెంటర్‌కు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంను పాటించాలని లేదంటే సదరు చట్టం కింద నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్‌లు మరియు ఆయుష్ ఆసుపత్రులతో సహా అన్ని ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు చట్టబద్ధంగా కార్యకలాపాలను కొనసాగించడానికి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద నమోదును నిర్ధారించుకోవాలని డిప్యూటీ డెమో మొహమ్మద్ ఫైజ్మోహియుద్దీన్ పునరుద్ఘాటించారు.



# 9.3 కేజీల గంజాయి పట్టివేత

## -బజాజ్ పల్సర్, హోండా యునికార్న్ స్వాధీనం, ముగ్గురు అరెస్ట్

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

ఆంధ్రఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్, హోండా యునికార్న్ వాహనాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మంగళవారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు.గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్



టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డులో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ద్విచక్ర వాహనాలు (బజాజ్ పల్సర్ మరియు హోండా యునికార్న్) ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. గంజాయి తూకం వేయగా 9.3 కేజీలు ఉన్నట్లు దాని విలువ రూ.4.65 లక్షలుగా నిర్ధారించారు.ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పరారీలో నకిలీ ఏటీఎం దొంగలు

**కొత్తగూడెం క్రైం, మే 13 – ప్రభాతవార్త:**

నకిలీ ఏటీఎంలో ద్వారా ఖాతాదారుల నుంచి పిన్ నంబర్లు తెలుసుకొని కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కేసులో నలుగురు జైలు నుంచి పరారయ్యారని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. క్రైం నంబర్ 78/2013, క్రైం నంబర్ 14/2012, యూ/ఎస్ 420, 468, 379 సెక్షన్ 66(సీ)(డీ) ఆఫ్ ఐటీ యాక్టు ఆఫ్ పీఎస్ కొత్తగూడెం వన్టౌన్ కేసులలో జైలు శిక్ష, బెయిల్‌పై వచ్చి పరారీలో ఉన్నారు. కొత్తగూడెం ఫస్ట్ ఎడిషనల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి సదరు నింధితులకు 82,83 సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై కొత్తగూడెం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ ప్రకటన విడుదల చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన హరిదాస్ బిశ్వాస్, డీఎన్ మజుందార్, సోనాలికార్, ఆశీష్ దత్తాలు ఏటీఎంలో నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కేసులో నిందితులని పేర్కొన్నారు. వీరి జాడ తెలిసినవారు 8712682017 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

# చిట్టి నిర్వాహకురాలు పై కేసు నమోదు చేసిన పాల్వంచ రూరల్ పోలీసులు..

**పాల్వంచ, మే 13 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవపురం గ్రామానికి చెందిన భూ రెడ్డి భూలక్ష్మి పాల్వంచ రూరల్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు పోలీసుల కథనం ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన రేవతి అనే మహిళ భూలక్ష్మి వద్ద లక్ష రూపాయల విలువ చేసే రెండు చిట్టిలను వేసింది.. పూర్తిగా కట్టినప్పటికీ వాడుకున్న పైకాన్ని భూలక్ష్మి ఇవ్వటంలో లేటు చేయటమే గాక సోమవారం డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతోపాటు రేవతిని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిది రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సురేష్ తెలిపారు.

# విద్యుత్ షాక్ గురై ఎద్దు, ఆవులు మృతి

**కారేపల్లి మే 13 ప్రభాతవార్త :**





సింగరేణి మండలం చీమలపాడు ప్రాంతం నాను నగర్ తండా గ్రామ పరిధిలో విద్యుత్ శాఖ కు గురై లక్ష రూపాయలు విలువ చేసే ఎద్దు ఆవు మృతి చెందాయి. నాను నగర్ తండాకు చెందిన శంకరకు చెందిన ఆవు వాంకుడోత్ చిన్నాకు చెందిన ఎద్దు ఉదయం మేత కోసం చేదుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తెగి విద్యుత్ సరఫరా అవుతున్న వైర్లను ను తాకడంతో మృతి చెందాయి . సమాచారం తెలుసుకున్న రైతులు అక్కడికి వెళ్లి బోరున విలపించారు . మృతి చెందిన వాటి విలువ విలువ సుమారుగా ఒక లక్ష రూపాయలు పైన ఉంటుందని రైతులు ఆవేదన వెలిబుచ్చారు, . స్థానిక కాంగ్రెస్ నాయకులుమాళోత్ భావసింగ్ రైతులను ఓదారుస్తూ విద్యుత్ అధికారులకు తెలుపుతానని రైతులకు నష్టపరిహారం లభించేలా కృషి చేస్తానని తెలిపారు.

# కరెంట్ షాక్ తో కోడెదూడ మృతి



**కామేపల్లి,మే 12 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో 11 కెవీ విద్యుత్ వైర్ తగిలి గ్రామానికి చెందిన రైతు బోడా శంకర్ కోడెదూడ మంగళవారం మృతి చెందింది. మేతకు వెళ్లగా క్రిందపడి ఉన్న తీగను తాకడంతో కోడెదూడ షాక్ గురై మృతి చెందింది.

# ఈసం జ్యోతిర్మయి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-సీనియర్ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ పి.రాజశేఖర్**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో పిహెచ్డీ చేసి డాక్టరేట్ పొందిన భద్రాచలం డివిజన్‌కు చెందిన ఈసం జ్యోతిర్మయకు బండారు చంద్రరావు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి బిసిఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ .. జ్యోతిర్మయి ఫిజిక్స్లో డాక్టరేట్ పొందటం భద్రాచలం ఏజెన్సీ కే గర్వకారణమని అన్నారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. వారి తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి.లక్ష్మినారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.వి.వి.ఎస్.నారాయణ, ట్రస్టుల జిల్లా కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి తదితరులు జ్యోతిర్మయి కృషిని అభినందించారు. అనంతరం డాక్టర్ పి.రాజశేఖర్ శాలువాతో జ్యోతిర్మయిని సన్మానించి పుష్పగుచ్ఛం మెమెంటో అందించారు. ట్రస్టు సభ్యులు ఆమె తండ్రి అనంతయ్యను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు రామ్మోహన్ రావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, రాజబాబు,ట్రస్టు సభ్యులు వైవి రామారావు, డి.లక్ష్మి, కొలగాని రమేష్, ఎం.లీలావతి, యు.జ్యోతి, జీవనజ్యోతి, బిబిజి తిలక్, కోరాడ శ్రీనివాసరావు, ఎస్.భూపేందర్, ఎస్.అజయ్ కుమార్, కుంజా శ్రీనివాసరావు, ధనకొండ రాఘవయ్య, కే.రవి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల భర్తీ ప్రక్రియ పూర్తి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులకు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలలో, వసతి గృహాలలో భర్తీ చేసి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వారి ఉత్తర్వుల ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం 07, ఖమ్మం 02, మహబూబాబాద్ 09, హనుమకొండ 05 జిల్లాలలో ఖాళీ ఉన్న 23 పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందించిన అనంతరం పిఓ మాట్లాడుతూ నూతనంగా హాస్టల్ వెల్ఫేర్ అధికారులుగా బాధ్యతలు తీసుకుంటున్నందున సీనియర్ల సలహాలు తీసుకొని ఉద్యోగ ధర్మం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలలో పని చేస్తున్నందున చిన్న పిల్లల పట్ల చాలా బాధ్యతగా ఉండాలని, బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలలకు వసతి గృహాలకు సరఫరా అయ్యే సరుకుల విషయములో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, 24 గంటలు మీరు పని చేసే ఇన్స్టిట్యూషన్లలో ఉండాలని, స్థానికత తప్పనిసరిగా పాటించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎవరైనా పిల్లలు అనారోగ్యానికి గురి అయితే పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి వెంటనే వారిని దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో జాయిన్ చేసి వైద్య పరీక్షలు చేయించాలని, అనధికారికంగా ఎవరు సెలవులు పెట్టకూడదని, పిల్లల సంరక్షణ పట్ల అశ్రద్ధ చూపిన హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పకుండా తీసుకోవడం జరుగుతున్నందున ఉద్యోగ ధర్మం అనేది చాలా బాధ్యతగా చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. జిల్లాల వారీగా అభ్యర్థులను ఖమ్మం జిల్లాలో ఎస్ టి బి హెచ్ మధిర నాగేంద్రబాబు, ఎస్ టి జి హెచ్ మధిర సౌజన్య, హనుమకొండ జిల్లాలో ఎస్ టి బి హెచ్(బి) హనుమకొండ సత్యనారాయణ, ఎస్ టి బి హెచ్ వంగర బ్రహ్మాచారి, ఎస్ టి బి హెచ్ (ఏ) హనుమకొండ శ్రీనివాస్, పీఎంహెచ్ గర్ల్స్ జులై వాడ వరంగల్ మమత, ఎస్ టి బి హెచ్ పరకాల కృష్ణ మోహన్ రాజు, మహబూబాబాద్ జిల్లాలో డి ఎ హెచ్ బాలికలు కొత్తగూడ అనూష, డి ఎ హెచ్ బాలురు తొర్రూరు సత్యనారాయణ, ఎస్ టి బి హెచ్ జాముల్లపల్లి సతీష్, ఎస్ టి బి హెచ్ మహబూబాబాద్ లక్ష్మీ నరసయ్య, ఎస్ టి బి హెచ్ మరిపెడ రమేష్ కుమార్, ఎస్ టి బి హెచ్ తొర్రూరు కృష్ణస్వామి, ఎస్ టి బి హెచ్ ఓట్లవాడ శ్రీకాంత్, పీఎంహెచ్ బాలికలు కేసముద్రం రాజు, డి ఎ హెచ్ బాలికలు తొర్రూరు సుమలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పి ఎం హెచ్ బాలురు మణుగూరు శివ నాగ సాయి ప్రసాద్, పి ఎమ్ హెచ్ బాలురు గుండాల చింత రాకేష్, ఎస్ టి జి హెచ్ గుండాల చందన, ఎస్ టి జి హెచ్ కొత్తగూడెం ఉప్పలమ్మ, ఎస్ టి బి హెచ్ మణుగూరు రాజు, ఎస్ టి బి హెచ్ దుమ్ముగూడెం విజయవర్ధన్, ఎస్ టి బి హెచ్ చెర్ల సర్వర్ లను నియామకం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోడిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ మరియు హెచ్ డబ్ల్యూ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి గూటి జోలికి వస్తే సహించం

**-అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**చర్ల, ప్రభాతవార్త :**

స్వతంత్ర భారతదేశంలో ఏడు దశాబ్దాలు గడిచిన నిరుపేద ప్రజలు ఇంకా బరకాల గూటిలోనే తల దాచుకుంటూ జీవనం గడుపుతూ ఉంటే పేదవాడి గూటిజోలికి వచ్చె బడా బాబుల సంగతి చూస్తామని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు హెచ్చరించారు . మంగళవారం మండల పరిధిలో ఉన్న నిరుపేదల అందరిని సమీకరించి అర్హులైన పేద ప్రజల అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మండు టెండని సైతం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చాలామందికి ఇళ్ల స్థలాలు లేక, ఉండి సరైన స్థిర నివాసం లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సైతం పక్కా ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు మధ్య నిరుపేదలు నలిగిపోతున్నారని ఆయన విమర్శించారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఉండగా భర్త పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లో ప్రభుత్వ విధానం తేటతెల్ల మవుతుందని ఆయన మండిపడ్డారు. స్థానిక అధికార పార్టీ వారు , ప్రభుత్వ ఉద్యోగులే ఇందిరమ్మ ఇల్లు జాబితాను తయారు చేశారని అంటూ ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం అసలు మాకు ఎటువంటి సంబంధం లేకుండానే ఇందిరమ్మ కమిటీల పేరిట ఇందిరమ్మ ఇళ్ల జాబితా అధికార పార్టీ మల్లగుల్లాలై తయారు చేసి పక్కా ఇల్లు ఉన్నవారికి ఇల్లులు మంజూరు చేయడం జరిగిందని తెలుపుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దృష్టి సారించి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితా తయారుచేసి పేదవాడి గూడు కలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో అవకతవకలతో ఇప్పటివరకు తయారు చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను వెంటనే రద్దుచేసి యుద్ధ ప్రతిపాదికన పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తయారు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ జనాభా ప్రాతిపదికన మరికొన్ని ఇండ్లను మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పొనుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ సింగ్, వరదల వరలక్ష్మి, శాఖ కార్యదర్శి దున్న శివ సాయి, సోంది నారాయణ, కుర్సం రాంబాబు, శ్యామలకాంతయ్య, బండారి నరసయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నిరుపేద ప్రజలు పాల్గొన్నారు.






## అడవిలో ఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యక్షం

**-ఆంజనేయస్వామిని దర్శించుకున్న పొదెం**

**బూర్గంపహాడ్ మే 14 ప్రభాతవార్త :**

బూర్గం పహాడ్ మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్డు అటవీ ప్రాంతం లో ఒక చెట్టుకు ఏప్రిల్ 26వ తేదీన ఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యక్షం కావడంతో భక్తులు చేరుకొని పూజలు నిర్వహిస్తున్నారు. కాగా భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మంగళవారం ఆ ప్రాంతంలో ఆగి ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు తదితరులు కూడా ఆంజనేయ స్వామి విగ్రహానికి దండం పెట్టి మొక్కుకున్నారు. ప్రతి మంగళవారం స్వామివారికి పూజలు చేసి భక్తుల చేత భజనలు చేయిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం భక్తులతో నిండిపోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## తాసిల్దార్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బూర్గంపహాడ్, మే 14,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ నూతన తహసీల్దార్ గా భాద్యతలు చేపట్టిన వివేక్ ని మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమం లో పినపాక నియోజకవర్గ ఖిబిఖి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు. బి. సి సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ, మండల ఉపాధ్యక్షులు చిప్పా రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాజీద్, పోలుకొండ ప్రభాకర్ పాల్గొన్నారు.



## గురుకుల కళాశాలలో సీట్ల భర్తీ కొరకు స్పాట్‌కౌన్సిలింగ్

**-ఆర్‌జెసి ప్రిన్సిపాల్ పద్మావతి, యుఆర్‌జెసి ప్రిన్సిపాల్ రమాదేవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2025 - 26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం(జూనియర్ ఇంటర్) సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఆర్ జె సి ప్రిన్సిపాల్ పద్మావతి, యుఆర్‌జెసి ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఇటీవలే పదవ తరగతి (2024 25 విద్యా సంవత్సరం) పూర్తయిన అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 15వ తేదీ నాడు బాలురకు, 16వ తేదీ నాడు బాలికలకు ఉదయం 9 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ మరియు అడ్మిషన్ ప్రక్రియకు భద్రాచలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) హాజరు కాగలరని వారు తెలిపారు.ఈ సదా అవకాశాన్ని గిరిజన విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పేదల కష్టాలు గుర్తించిన జన నేత 'ఆళ్ల గురుప్రసాదరావు'

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గురు
- పార్టీ విస్తరణకు గురు ప్రసాద్ చేసిన కృషి మరువలేనిది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, మే 13 – ప్రభాతవార్త:





పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అల్లా గురుప్రసాద రావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో లయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదలకు న్యాయ సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మిరియాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఆడుసుమల్లి సాయిబాబా, కందుల భాస్కర్, కె జమలయ్య, యూసుఫ్, పద్మజ, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీం ఖాన్, నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, తూము చౌదరి, దయానంద్, మద్దెల శివకుమార్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, కుటుంబ సభ్యులు కుమార్తె అరుణ, పి రాధాక్రిష్ణ మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

లక్ష్మీదేవిపల్లి, మే 13 – ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి, పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారులతో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేద్దాం

కొత్తగూడెం టౌన్, మే 13 – ప్రభాతవార్త:



జేఏసీ ఆధ్వర్యంలో 20వ తారీకున నిర్వహిస్తున్న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పాల్గొని మాట్లాడారు.... నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని, కోల్ బ్లాక్ లను ప్రైవేటీకరించకుండా నామినేషన్ పద్ధతిలో సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క గేటు సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మల్లికార్జున్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రాజాక్, సిఐటియు జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు, ఐ ఎఫ్ టి యు నాయకుల సంజీవరావు, టీబీజీకేఎస్ నాయకులు కాగితపు విజయ్ కుమార్, రాజ్ కుమార్, ఎఐటియూసి నాయకులు వీరస్వామి,గట్టయ్య ఎం ఆర్ కే ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమార్, బి రాజేశ్వరరావు, భీముడు సిఐటియు నాయకులు విజయగిరి శ్రీనివాస్, శ్రీ రామ్మూర్తి, అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆళ్లగురుప్రసాద్ సంస్మరణ సభలో కోనేరు చిన్ని

కొత్తగూడెం, మే 13 – ప్రభాతవార్త:



కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సీపీఐ పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ళ గురుప్రసాద్ రావు సంస్మరణ సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు చిన్ని పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపించిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని చెప్పారు. ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదలకు న్యాయ సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు,కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి ..

- పీస్ కమిటీ మీటింగ్ లో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, మే 13 – ప్రభాతవార్త:



శాంతియుత వాతావరణంలో మతపరమైన పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహమాన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. వచ్చేనెల జరగబోయే బక్రీద్ పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిఎస్పి రెహమాన్ ఆదేశించారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ టి. రమేష్, మత పెద్దలు పాల్గొన్నారు.

# సీనియర్ ఇంటర్ రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు

- అభినందించిన కృష్ణవేణి కాలేజీ డైరెక్టర్

లక్ష్మీదేవిపల్లి, మే 13 – ప్రభాతవార్త:



మార్చి నెలలో జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థిని హాసినికి వెయ్యి మార్కులకు గాను 994 మార్కులు సాధించింది. ఇంటర్ బోర్డు వారు కల్పించిన రీ వెరిఫికేషన్ అవకాశాన్ని ఉపయోగించుకొని రెండు మార్కులు అధికంగా సాధించింది. ఈ రోజు బోర్డు నుంచి వచ్చిన సమాచారంతో వెయ్యికి 996 మార్కులు సాధించి రాష్ట్రంలో అగ్రగామి విద్యార్థిగా నిలిచింది. ఈ విద్యార్థినిని కాలేజీ డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు, అధ్యాపక బృందం అభినందించారు.

# ధాన్యం కొనుగోలు అక్రమ వసూళ్లు పై చర్యలు

## - జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలం తుంగారం గ్రామం లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం లో అక్రమ వసూలు పై జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు మంగళవారం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్న ఘటన చోటు చేసుకున్నది . వివరాల్లోనికి వెళితే. చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ తుంగారంలోని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం. ద్వారా గత కొన్ని రోజుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ సంబంధిత మిల్లులకు తరలిస్తున్న క్రమంలో. గత పది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన కొంతమంది అన్నదాతల ధాన్యాన్ని. ప్రభుత్వ నిబంధనల ప్రకారము తేమ శాతం మరియు ధాన్యములో తాలు లేకుండా తూర్పాల పోసిన ధాన్యాన్ని కింటా కి 2300 రూపాయల చొప్పున పది రోజులు క్రితమే ఇల్లందు మరియు లక్ష్మీపురం లో ఉన్న మిల్లర్లకు . ధాన్యాన్ని లారీలతో తరలించగా. పది రోజుల అనంతరం ధాన్యములో తాలు. తేమశాతం ఉన్నందున 41: కేజీ ఉన్న టిక్కీకి మరో రెండు మూడు కేజీలు తరుగు తీస్తేనే లారీలు అన్లోడ్ చేసుకుంటాము అంటూ సొసైటీ సిబ్బంది ద్వారా అన్నదాతల తో నేరుగా మిల్లర్లే తెలపడంతో అన్నదాతలు అవాక్కైనారు తరుగు డబ్బులు నేరుగా రైతులే చెల్లిస్తేనే మిగిలిన మీ ధాన్యం డబ్బులు త్వరగా వేస్తామంటూ తెలపడంతో చేసేదేమీ లేక . అమాయక అన్నదాతలు వారు వేసిన ధాన్యం క్వింటాల ప్రకారంగా తరుగు డబ్బులు నేరుగా మిల్లర్ల ఎకౌంట్లోకి జమ చేయగా మిగిలిన కొందరు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఫోన్ ద్వారా డబ్బులు బదలాయింపు చేయించిన్నారు. దీంతో. అన్నదాతల్లో కొందరు తమ సెల్ ఫోన్ లో తమ వద్ద నుండి మిల్లర్లు అక్రమ వసూళ్ల చేయించుకున్నారని తీసి న వీడియోలు. వాట్స్ అప్ గ్రూపులో వైరల్ కావడంతో మంగళవారం జిల్లా యంత్రాంగం మొత్తం తుంగారం గ్రామపంచాయతీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకున్నారు ముందుగా సివిల్ సప్లై డిటి వెంకటేశ్వర్లు తరువాత డి సి ఓ రుక్మిణి దేవి. డి ఎం. త్రినాథ్. అదేవిధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావు గంటల అవధిలోనే ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకోవడంతో అన్నదాతలు ఒక్కసారిగా అవాక్కైనారు జాయింట్ కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో రైతులు వద్ద అక్రమ వసూళ్లపై సంబంధిత అధికారులను. సొసైటీ సిబ్బందిని అడగగా కొనుగోలు కేంద్రం నుండి మిల్లర్లకి లారీల ద్వారా ధాన్యాన్ని పంపిస్తుంటే మిల్లర్లు వాటిని దించుకోకుండా రోజులు గడుపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు ధాన్యం మంచిగున్న మంచిగా లేదంటూ తేమ తాలు ఉందంటూ తరుగు సైతం పెంచితేనే దించుకుంటామంటూ లేకపోతే లేదు అంటూ . అదేవిధంగా లారీల ద్వారా పంపించిన దాన్యం మొత్తం ఆన్లైన్ కావడంతో తరుగుని తీయడం సాధ్యపడదు కాబట్టి తరుగు డబ్బులు రైతుల ద్వారా తమ ఎకౌంటు కి వేస్తేనే. ధాన్యాన్ని దించుకొని మొత్తం డబ్బులు త్వరగా వేస్తామంటూ తెలపడంతో అది విన్న అన్నదాతలు. ధాన్యం కాటాలై పది రోజుల తర్వాత ఇప్పుడు చెప్పడం ఏంటని అన్నదాతలు మిల్లర్ తో మాట్లాడితే ఇష్టమైతే ఇవ్వండి లేకపోతే లేదు అనడంతో చేసేదేమీ లేక సుమారు 13 మంది అన్నదాతలు కొందరు నేరుగా మిల్లు యజమానులకే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించగా అవకాశం లేని అన్నదాతలు కొందరు అక్కడే ఉన్న సొసైటీ సిబ్బంది ఫోన్ ద్వారా ఇల్లందు మిల్లు యజమానికి 37 వేల రూపాయలు అదేవిధంగా లక్ష్మీపురం మిల్లు యజమానికి 23.



వేల రూపాయలు. పంపించినట్లు తెలిపారు . దీంతో జాయింట్ కలెక్టర్ సొసైటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మిల్లర్లో డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలి కానీ రైతుల ద్వారా డబ్బులు ఇప్పించడం సరి కాదన్నారు ఇందుకుగాను సంబంధిత వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను. ఆదేశించినారు.

### నీ కాళ్లు మొక్కుతా బాంచన్ అమాయకుడు మీద కాదు మీ చర్యలు... మిల్లర్లపై చర్యలు తీసుకోండి...

#### - బక్క చిక్కిన ముసలి రైతు



అమాయకుడు మీద కాదయ్యా మీ చర్యలు..... అక్రమ వసూలు చేయించుకున్న మిల్లర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కి చెప్పండి....... . మీ కాళ్లు మొక్కుతా బాంచన్ అంటూ 80 సంవత్సరాలు పైబడిన ముసలి రైతు వేడుకున్న. తీరు అక్కడున్న అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. మా స్వార్థం కోసం కొంతమంది యువ రైతులు తీసిన వీడియోలు ద్వారా ఓ అమాయకుడు బలవుతున్నాడు. రోజులు గడుస్తున్న వడ్లు కొనరాయే.... కొన్న ధాన్యానికి డబ్బులు వెయ్యరాయే.... డబ్బులు త్వరగా పడాలంటే మాదర్ చోద్ మిల్లర్లు . మమ్మల్ని మాయ చేసి. మా వద్ద నుండి అక్రమ. వసూళ్లకు పాల్పడ్డ మిల్లర్లని వదిలి మా కోసం...... మా స్వార్థం కోసం..... పని చేసిన సొసైటీ సిబ్బంది పై చర్యలు తీసుకుంటే. ఎనకట .పెద్దలు చెప్పినట్లుగా ఇంట్లోకి వెళ్ళినోడిని వదిలి తలుపు తీసినోడిది తప్పన్నట్లుగా ఉంటుంది .కావున ఈ అక్రమ వసుళ్లకు సొసైటీ సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదు. మిల్లర్లే మమ్మల్ని డబ్బులు అడిగినారు అవకాశం ఉన్న వాళ్ళు నేరుగా మిల్లర్లకే డబ్బులు చెల్లించినారు అవకాశం లేని వారు అక్కడే ఉన్న సొసైటీ సిబ్బంది ఫోన్ ద్వారా మిల్లర్లకు డబ్బులు చెల్లించాము అంతేతప్ప సిబ్బంది ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని బొక్క చిక్కిన రైతుతో పాటు పలువురు అన్నదాతలు తెలిపారు.

# ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం

## - ప్రతీ గ్రామం, వాడలో సీపీఐ వందేళ్ల జెండా ఎగరాలి

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మే 13 – ప్రభాతవార్త:**

జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీ లో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం కమ్యూనిస్టు భావజాల ప్రకటనలు, ప్రసంగాలు చేయని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు సమాజ పురోభివృద్ధికి విఘాతమని, ఈ రేండూ అంతమైతేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరుమీదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ




ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష...

## - 3352 మందికి 3117 మంది హాజరు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 13 – ప్రభాతవార్త:**



పాలీసెట్ 25 ప్రవేశ పరీక్ష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు పాలీసెట్ కోఆర్డినేటర్, రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్తగూడెం6 ,భద్రాచలం2, మణుగూరు3 సెంటర్లలో పరీక్ష నిర్వహించామని అన్ని సెంటర్లలో ప్రశాంతంగా పరీక్ష నిర్వహణ జరిగిందని. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మణుగూరు (2) సెంటర్లలో 618 మంది హాజరవ్వగా 27 మంది గైరాజరయ్యారని, అలాగే భద్రాచలం రెండు సెంటర్లలో 659 హాజరు హాజరవ్వగా 60 మంది గైరాజరయ్యారని , అలాగే కొత్తగూడెం పరిధిలోని ఆరు సెంటర్లలో 1840 మంది హాజరవ్వగా 148 మంది గైరాజరయ్యారని ఆయన తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా3352 మందికి 3117 మంది పరీక్షకు హాజరయ్యారని మొత్తం93 శాతం హాజరయ్యారు తెలిపారు.

# ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే చట్ట చర్యలు తీసుకుంటాం ..

## - అటవీ సంపదను కాపాడడం అందరి బాధ్యత...

## - (సిసిఎఫ్ )కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీమా నాయక్...



**కొత్తగూడెం, మే 13 – ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లా లోనీ ఫారెస్ట్ భూముల్లో కబ్జాలు చేసి అంటే నిర్మాణాలు చేబడితే అటవీ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిసిఎఫ్ భీమా నాయక్ స్పష్టం చేశారు.. అటవీ సంపదను సంరక్షించడం అందరి బాధ్యతగా భావించాలని సూచించారు భద్రాద్రి జిల్లా పర్యవేక్షణలో భాగంగా మంగళవారం లక్ష్మీదేవి పల్లి లోని ఇల్లందు గెస్ట్ హౌస్ లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ఫారెస్ట్ అభివృద్ధి కోసం అటవీశాఖ అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా ప్లాంటేషన్ అభివృద్ధి తోపాటు కిన్నెరసానీ ప్రాజెక్టు వద్ద మూడు సఫారీలను ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వృక్షాలు, జంతువులు, ఫారెస్ట్ భూములను సంరక్షించేందుకు విజిలెన్స్ అధికారులు ప్రజావేక్షించేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏవైనా ఆక్రమణలు, సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు తెలియజేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని విజ్ఞప్తి చేశారు. అటవీ సంరక్షణతో భావితరాలకు ఎంతో ఉపయోగ ఉంటుందని .. వృక్షాలను కాపాడితే సకాలంలో వర్షాలు కురిసి వాతావరణం సమతుల్యత చేకూరుతుందని తెలిపారు.

# వనరుల సద్వినియోగంతో ఆర్టీసీ సేవలు విస్తృతంకై కృషి

**- టిఎస్ ఆర్‌టిసి కరీంనగర్ జోన్ ఈడి పీ.సోలోమాన్**

మధిర మే 12 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అన్ని ఆర్టీసీ డిపోల పరిధిలో స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రయాణికులకు మెరుగైన సర్వీసులను అందించడం జరుగుతుందని టి ఎస్ ఆర్ టి సి కరీంనగర్ జోన్ ఈడి సోలోమాన్ తెలిపారు. మంగళవారం ఆయన ఖమ్మం ఆర్ఎం సరీరామ్ తో కలిసి మధిర డిపోను ఆకస్మికంగా సందర్శించారు. ఆర్టీసీ డిపో పరిధిలో అన్ని విభాగాలను పరిశీలించిన ఈ డి పో పరిధిలో సర్వీసుల వివరాలను సంస్థకు చెందిన బస్సు లు ప్రైవేటు హైర్ బస్సు లు డిపో నుండి తెలంగాణ రాష్ట్రంలోని తలుపు ప్రాంతాలకు నడుపుతున్న సర్వీసుల వివరాలను, గతంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల పరిధిలో నడిచిన సర్వీసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశీలించి మౌలిక సదుపాయాల విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి డిపో పరిధిలోని పలు అంశాలను సర్వీస్ వివరాలను ప్రజల నుండి కొత్త సర్వీస్ల కోసం వచ్చిన వినతులను సిబ్బంది అధికారుల మధ్య సమన్వయంతో డిపో కు వస్తున్న లాభాల విషయమై ఆర్ఎం డి.శంకర్రావు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు డిపోలోని వివిధ విభాగాల సూపర్వైజర్లు డ్రైవర్లు కండక్టర్లతో పాటు యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఈడి సులోమాన్ మాట్లాడుతూ, టీం20 అనే కార్యక్రమాన్ని డిపో పరిధి లో అవలంబించాలని సూచించారు. మధిర డిపో నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు ల ను నడిపేందుకు తగిన కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. డిపో అభివృద్ధికి సంబంధించి, కొత్త బస్సు ల కేటాయింపుకు సంబంధించి యాజమాన్యం ద్వారా ప్రభుత్వానికి



ప్రతిపాదనలు పంపడం జరిగిందని పరోక్షంగా వెల్లడించారు. రానున్న కాలంలో విస్తృతమైన సేవలతో పాటు డిపో ల పరిధిలో ఉన్న వండరులను సద్వినియోగం చేసుకొని ఆదాయ వనరులను సృష్టించేందుకు ప్రణాళికలతో కూడిన కృషి జరుగుతున్నదని ఈడీ వెల్లడించారు.

**అధికారులకు ఘన సన్మానం:**

మధిర ఆర్టీసీ డిపోకు విచ్చేసిన ఆర్టీసీ ఈడి సల్మాన్ ,ఖమ్మం ఆర్టీసీ ఆర్ఎం సరిరాము లను మధిర ఆర్టీసీ డిపో ఎస్ డబ్ల్యూ యు (ఐ ఎన్ టి యు సి) డిపో సెక్రటరీ పత్తేపరపుఅనూష డిపో కార్యదర్శి మడుపల్లి నాగేశ్వరరావులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మధిర డిపో అభివృద్ధి విస్తరణకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక నిధులను కేటాయించిన క్రమంలో నిధులను సద్వినియోగం చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సర్వీసులు ఏర్పాట అయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

**- తహాశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు**

బోనకల్, ప్రభాతవార్త :

భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం మండల పరిధిలోనిరావినూతల,రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లను నిర్వహించిన తహాశీల్దార్లు.భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహాశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల, రాపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు రావినూతలలో 122. రాపల్లి లో 144 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్



మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకుసులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపాఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలి : బెజవాడ

మధిర మే 13 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి చెందాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు అధ్యక్షతన స్థానిక రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేటికీ పలుమార్లు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిందని ఆయనప్పటికీ అర్హుల జాబితాలో అనర్హులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్న ఆక్షేపణలు ప్రతి ప్రాంతంలో ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపచేసేలా పారదర్శకమైన పాలనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం కూడా ఈ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఇందుకు భిన్నంగా అనర్హులకు అందలం ఎక్కిస్తే ప్రశ్నించే



గొంతుకగా కమ్యూనిస్టు పార్టీ తన పాత్రను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పార్టీని విస్తృతం చేయడం ద్వారా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల పాత్రను ప్రజల మద్దతుతో బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం.ఏ రహీం,ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,ఊట్ల రామకృష్ణ,జిల్లా బ్రహ్మం,పున్నవెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి ల్యాండ్ సర్వే చేసిన డిప్యూటీ కలెక్టర్

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మీపురం రెవిన్యూ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు సంబంధించి 41 సర్వే నంబర్ లో గల 25 ఎకరాల భూమిని ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ సందర్భంగా పనులు ప్రారంభమైన దరిమిలా అధిక ప్రాధాన్యత సంతరించుకున్నది ల్యాండ్ సర్వే ను మండల సర్వేయర్ మరియు జిల్లా ల్యాండ్ సర్వేర్ డిప్యూటీ కలెక్టర్ మ్యాపింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బందితో పాటు జిల్లా ల్యాండ్ సర్వే సిబ్బంది పాల్గొన్నారు.






# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయండి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు**

బోనకల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోగల కలకోట పర్యటనలో భాగంగా మొదటి కలకోట గ్రామం నుంచి మోటమరి వరకు రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కలకోట గ్రామంలో చేపల సొసైటీ నూతన కార్యాలయాన్ని ఓపెన్ చేస్తారు. అనంతరం నూతన అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కి శంకుస్థాపన చేస్తారు . అనంతరం రావినూతల టు ఆళ్లపాడు గ్రామం వరకు నిర్వహిస్తున్న రోడ్డు విస్తరి పనులకు శంకుస్థాపన చేస్తారు కావున కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు.కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నారు.

# మా ఇండ్లకు దారి ఇప్పించండి

**- తహాసిల్దార్‌కు వినతి పత్రం**

ముదిగొండ ప్రభాతవార్త :



ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో గత ప్రభుత్వం లో రెండు పడక గదుల 20 ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేసిన విషయం విధేయతమే అట్టి ఇండ్లకు ప్రభుత్వం నుండి రాకపోకల కొనసాగించుటకు రోడ్డును చూపించి రోడ్డు పక్కనే డ్రైనేజీ నిర్మించి ఇవ్వటం జరిగింది కానీ ఇప్పుడు సంవత్సరం నుండి కొందరు వ్యక్తులు మా తాతల తరంది ఆ స్థలం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అప్పుడు మీకు తాత్కాలికంగా మేమే ఇచ్చాము ఇప్పుడు ఇవ్వము అంటూ కొత్త సమస్య పుట్టిస్తూ వాహనాలు రాకుండా అడ్డంగా రాళ్లు పరుస్తూ మాకు ప్రభుత్వం ఇచ్చిన రోడ్డుపై ఇబ్బందులు కలగజేస్తున్నారు మా ఇండ్లకు రాకపోకలు పోవుటకు ఇబ్బందికరంగా ఉన్నది కావున ప్రభుత్వం,అధికార యంత్రాంగం దృష్టి సారించి మాకు శాశ్వత పరిష్కార మార్గం చూపగలరని మండల తాహిశిల్దార్ సునీత ఎలిజిబెత్ కు వినతి పత్రం అందజేశారు మాకు న్యాయం చేయని యెడల ఎంతటి నిరసనకైనా ముందుంటామని మాకు గ్రామం నుండి మా సమస్యపై రాజకీయలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా రాజీవ్ గాంధీ,లంజపల్లి గణేష్, జిల్లా ఉపేందర్, కుక్కల నాగేశ్వరరావు, కుక్కల రవి, లంజపల్లి వీరబాబు, లంజపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం

**సిబిల్ స్కోర్ లేకుండానే రుణాలు**
**సీతారామా నీళ్లు ఇల్లందుకు తీసుకువస్తాం**
**డిప్యూటీ సీఎం భట్టి**

**ఇల్లందు (టేకులపల్లి), మే 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు గొప్ప వరం అని, సిబిల్ స్కోర్ అవసరం లేకుండానే రుణాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం టేకులపల్లి మండలం



ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న 33/11కె.వి విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నీ నిరుద్యోగ యువతి, యువకులు వారి స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈ పథకంలో బ్యాంక్ క్రెడిట్ స్కోరింగ్ పై అనేక అపోహాలు వస్తున్నాయి అన్నారు. అభ్యర్థులు ఆందోళన చందవలసిన అవసరం లేదన్నారు. సిబిల్ స్కోర్ తో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తిస్తుందని హామీ ఇచ్చారు. జూన్ 2వ, తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా లబ్ధిదారులకు రుణాలు అందజేస్తామని తెలిపారు.



అలాగే సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గానికి వచ్చేలా చూస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకి సమాధానం ఇస్తూ ప్రస్తుతం రెండు లక్షల లోపు మాత్రమే రుణమాఫీ చేశామని తెలిపారు. పోడు భూముల సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, సింగరేణి సిఎండి బలరాం, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్పీ రోహిత్ రాజ్, డిఆర్డిఏ అధికారి విద్యా చందన, ఇల్లందు సింగరేణి జిఎం ఈసం కృష్ణయ్య, విద్యుత్ శాఖ అధికారులు మహేందర్, నందయ్య, వెంకటేశ్వర్లు, జి. రంగస్వామి, ఏఈ దేవా, బుజ్జి కన్నయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఉమా, టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న గ్రీన్ ఫీల్డ్ రహదారి గుత్తేదారు


**పెనుబల్లి, ప్రభాతవార్త, మే13:** ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ తమ బాధ్యతను మరిచి రోడ్డు నిర్మాణ పనులను కొనసాగిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే గుత్తేదారు. మండల పరిధిలోని ముత్తగూడెం నుండి ఆంధ్రాలోని రేచర్ల వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న యాజమాన్యం అడుగడుగున నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూంది. మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామం నుండి తిరువూరు వెళ్లే రోడ్డు నిర్మాణ దశలో ఉండటంవల్ల గడిచిన ఆరు సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణ గుత్తేదారు నిర్లక్ష్యం వలన ఓ పక్కన నానా అవస్థలు అనుభవిస్తూ ఉంటే దానికి తోడుగా గ్రీన్ ఫీల్డ్ అవే నిర్మాణ యాజమాన్యం రోడ్డు నిర్మాణం కోసం గ్రావెల్ ను,డస్టును తరలించేటటువంటి టిప్పర్లతో నిర్మాణ దశలో ఉన్న రోడ్డు కాస్త మట్టి రోడ్డు కంటే హీనంగా తయారయింది లంక సాగర్ నుండి మొత్తం కూడా వరకు వెళ్లే రోడ్డు నేటి తరంలోని రోడ్లు అంటే నమ్మే పరిస్థితి లేదు గడిచిన 30,40 సంవత్సరాలలో ఇటువంటి రోడ్డును చూసి ఉండం నేడు ఈ రోడ్డుకి ఇటువంటి దుస్థితికి కారణమైన గత రోడ్డు నిర్మాణగుత్తేదారు ఒక కారణమైతే నిర్మాణం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం యాజమాన్యం మరొక కారణం ఇలా గుత్తేదారుల వలన అనేకమంది ప్రయాణికులు ఆ రోడ్డునే మరిచి ప్రజానాయం మార్గాల ద్వారా ప్రయాణం కొనసాగిస్తున్నారు అవసరమైన మెటీరియల్ తరలిస్తున్న టిప్పర్లు ప్రయాణిస్తున్న రోడ్డుకు దుమ్ము ధూళి లేకుండా నిత్యం వాటరింగ్ చేయాల్సి ఉండగా కనీసం పట్టించుకోకుండా తమ అవసరం తీరితే చాలు



అన్నట్లుగా ప్రవర్తిస్తుండడంతో ప్రజల కంట్లో మన్ను ఉత్తేదారి జేబులో సోమన్నట్లుగా ప్రజల పరిస్థితి తయారయింది అదేవిధంగా పాత కార్యగూడెం కందిమల్ల వారి బంజర గ్రామాల మధ్య ఉన్న అండర్ పాస్ ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనువుగా లేక నానా అవస్థలకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి



కాకముందే అండర్ పాస్ కింద కాంక్రీట్ బీటలు వారడం, నిర్మాణ నాణ్యత పై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అండర్ పాస్ నిండా నిత్యం నీరు నిలిచి ప్రజలు సర్కస్ ఫీట్లు చేస్తూ ప్రయాణం ప్రమాధాలకు గురి అవుతున్నారు.గతంలో నిర్మాణ దశలో ఉన్న ఈ రోడ్డుమీద గ్రీన్ ఫీల్డ్ హైవే వాహనాలు నిత్యం తిరుగుతుండటం వలన ఈ రోడ్డు పూర్తిగా దంసమై ఐదు ఆరు అడుగుల లోతు గుంతలు ఉండటం తో ప్రజలు నానా అవస్థలకు గురి అవుతున్నారు. దీనికి తోడు కారాయి గూడెం అండర్ పాస్ నిర్మాణానికి దగ్గరగా బ్రిడ్జిల నిర్మాణానికి వాడే పవర్ ప్లాంట్ నుంచి వచ్చే యాష్ ఏకంగా రోడ్డు మీదనే పోస్తూ ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు దీని వలన అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురై ఆసుపత్రి పాలైనారు అయినా వెనుక నిర్మాణ యంత్రాంగం మాత్రం తమ పనే తమకు ముఖ్యం తప్ప ప్రజలవస్తులు తమకు అవసరం లేదన్నట్టుగా ప్రవర్తిస్తుంది అదేవిధంగా కొత్తకారాయగూడం నుండి ముత్తగూడెం వెళ్లే దారిలో కూడా ఇదే పరిస్థితితో ద్విచక్ర వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు ఈ రోడ్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం సమస్త క్యాంపు ఉండటంతో వందల వాహనాలు పెరిగే ఈ రోడ్డు అడవుల్లో రోడ్ల కంటే హీనంగా తయారైంది. కనీసం వాటరింగ్ చేసే పరిస్థితి కూడా లేదు. వేసవి కాలం కావడంతో రోడ్ నిర్మాణ వాహనాలు రాక పోకలు సాగిస్తున్న క్రమంలో పొగమంచును తలపిస్తుంది.నిర్మాణ సంస్థ గుత్తేదారులైన,రోడ్డు నిర్మాణ అధికారులైన కార్లలో తిరుగుతూ సామాన్య ప్రజల, ద్విచక్రవాహనదారుల అవస్థలు చూస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ సైతం కొరవడటం తో గ్రీన్ ఫీల్డ్ నిర్మాణ గుత్తేదారు ఆడింది ఆట పాడింది పాటగా ప్రవర్తిస్తున్నారు. ఇకనైనా గ్రీన్ ఫీల్డ్ నిర్మాణ గుత్తేధారు, ఆర్ అండ్ బి అధికారులు ప్రజా సమస్యను, తీవ్రతను గుర్తించి రోడ్ లో పడిన గుంతలను పూడ్చాలని, నిత్యం వాటరింగ్ చేసేలా చూసి, రోడ్ ప్రక్కన పవర్ ప్లాంట్ బూడిద డంపింగ్ స్థలాన్ని మార్చేలా చేసి మా ఇబ్బందులను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.





# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మరియు జల్ సంచయ్ జన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్,ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు.రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం, మండల మరియు మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయు విధంగా ప్రణాళికల రూపొందించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు.

జెల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉందని, మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫామ్ పాండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజె 230 పామ్ పాండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వసతి గృహాల్లో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# సరోజిని వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** ఎస్ కేటి సంస్థల డైరెక్టర్ దోసపాటి రాము జన్మదిన సందర్భంగా భద్రాచలంలోని సరోజినమ్మ వృద్ధాశ్రమం నందు మంగళవారం బియ్యం వితరణ చేశారు. అదేవిధంగా వనమా సంపత్ కుమార్, కోదుమూరు శ్రీకాంత్, రేపాక రాంబాబు, కంచర్ల శ్రీనివాసులు, ఐడియా రవి, రెండు కూలర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి, ఎస్.కే.టి స్టాఫ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది**
**-దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలి**
**-ఉపాధ్యాయుల వేసవి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం విద్యా విభాగం, మే 13 ప్రభాత వార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం, సోషల్ 436, ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు, 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఈఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు.ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని, ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, పిల్లలకు మంచి కంటెంట్ అందాలని, అవసరమైన పరికరాలు, స్పీకర్లు సమకూర్చుకోవాలని, ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. భవిత సెంటర్ వద్ద అవసరమైన పరికరాలను అందుబాటులో పెడుతున్నామని, దివ్యాంగులకు అనుకూలంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశామని, రవాణా ఇబ్బందులు ఉన్న 20 భవిత సెంటర్ల వద్ద విద్యార్థుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో పెట్టు కోవాలని అన్నారు.దివ్యాంగులు స్వతంత్రంగా సమాజంలో బ్రతికేలా వారిలో ధైర్యం నింపే విధంగా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలని అన్నారు. దివ్యాంగులు తమ శక్తిని తెలుసుకునేలా ప్రోత్సహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నిరుత్సాహపరిచేలా ప్రవర్తించవద్దని అన్నారు. ప్రేమతో దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ వారికి శిక్షణ అందించే ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని, విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌళిక వస్తువుల కల్పన, ఇన్ ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఒ రాజశేఖర్, ఏఎంఒ రవి కుమార్, ఎంఐఎస్ రామకృష్ణ, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి, ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సి.బి.ఎస్.ఇ. టెన్త్ 12వ తరగతి ఫలితాల్లో హార్వెస్ట్‌దే అగ్రస్థానం



**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాత వార్త:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ బోర్డు) వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి,12 వ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థినీ విద్యార్థులు తిరుగులేని విజయాలు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి లు తెలిపారు. 202425 విద్యాసంవత్సరానికి గాను సి.బి.ఎస్.ఇ బోర్డు వారు నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో తమ పాఠశాల నుండి 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవగా 100 ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థి కె. రిషిత్ 492/500 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎస్.తేజస్వీ 489/500, బి. హిమవర్షిని 487/500, ఎం. ధన్విత 485/500, బి.చందన 483/500సాధించడం హర్షనీయమన్నారు. తమ విద్యార్థులు 470 మార్కులకు పైగా 26 మంది, 450 మార్కులకు పైగా 76 మంది సాధించడం జరిగిందన్నారు.సి.బి.ఎస్.ఇ 12వ తరగతి పరీక్షాఫలితాల్లో శ్రీహార్వెస్ట్ విద్యార్థినీ, విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధిక మార్కులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచినట్లు తెలిపారు. 12 వ తరగతి చదువుతున్న ఎన్.రాఘవేంద్ర నవనీత్ 487/500 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. రేపల్లి శ్రీష 484/500, బి. సాయిచరణ్ 482/500 మార్కులు, ఎం. నాగయశ్వంత్ 482/500 మార్కులు, బి.సిద్దార్థ్ 482/500 మార్కులు, ఎన్.సి.హెచ్. జస్వంత్ సాయి 478/500 మార్కులు, బి. సంజయ్ 477/500 మార్కులు, జి.రాణి ఉమా అలేఖ్య 475/500 మార్కులు, డి.శ్రీనివాస గౌతమ్ రెడ్డి 472/500 మార్కులు, కె.రోహిత 471/500 మార్కులు, టి.డి.వి.ఎన్.ఎన్.నైమాంజలి 470/500 మార్కులు, బి. భార్గవి 470/500 సాధించి విజయ దుందుభి మ్రోగించారన్నారు. పరీక్షకు 185 మంది హాజరవగా, అందరూ ఉత్తీర్ణులై 100 ఫలితాలు సాధించారన్నారు. 480 మార్కులకు పైగా సాధించిన వారు 5 మంది, 470 మార్కులకు పైగా 12 మంది, 450కి పైగా 18మంది సాధించారన్నారు. విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# చిమ్మపుడిలో మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నేతలు



**రఘునాథపాలెం మే 13 ప్రభాతవార్త :** రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో కొద్దిరోజులక్రితం అకాలమరణం చెందిన హస్సేన్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందించిన కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జోనేబోయిన పాపయ్య , కోటేరు నర్సి రెడ్డి, యర్ర కరుణాకర్ రెడ్డి గ్రామ నాయ కులు కార్యకర్త _లు పాల్గొన్నారు.




## 23 చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం కల్చరల్ మే 13 ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ జానపద సినీ గాయకు డు జాన్ గానం చేసిన 23 అనే చిత్రం పోస్టర్ ను మంగళవారం భక్తరామదాసు కళ క్షేత్రం లో జరిగిన విలేఖరుల సమావేశం లో ఖమ్మం కళా పరిషత్ అధ్యక్షులు, సినియర్ నిర్మాత, నటుడు డాక్టర్ నాగబత్తిన రవి. ఏ ఆర్ ఏ సి పి నరసయ్య, విజయ డైరీ ఏ డి మురళీ, పల్లా రాజశేఖర్, లింగాల రవికుమార్, నందిగామ రాజ్ కుమార్, తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో జానపద గాయకుడిగా గొప్పగా రాణి స్తున్న గాయకులు జాన్ ఒంగోలు గీత్, ఆ ఆయుదుగురు మొదలైన సినిమాల్లో నటిస్తూ పాటలు పాడారు.తన నాల్గవ చిత్రం 23లో ఇపుడు ఒక హుషారైన జానపద పాట పాడి సినిమా గాయకుడిగా ఎదిగాడన్నారు ఈ నెల 16న తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుందని తెలియజేసారు. కోసి కోయగానే....అనే ఈ పాట ఇప్పటికే బాగా పాపులర్ అయ్యిందన్నారు. రాచకొండ రాజు స్వీయ నిర్మాణ దర్శకత్వం లో వస్తున్న ఈ సినిమా జైలు జీవితం ప్రధాన ఇతివృత్త గా ఒక విభిన్న కథాంశంతో తయారైందని పేర్కొన్నారు. వరంగల్ శంకర్ పాటలు రాసిన ఈ సినిమా కు మార్క్ రాబిన్ సంగీత దర్శకత్వం వహించారన్నారు. సినిమా రంగంలో నటుడుగా, గీత రచయిత గా రాణిస్తూనే ఇపుడు సినీ గాయకుడి గా కూడా చక్కటి గుర్తింపు తెచ్చుకుంటున్న జాన్ ను వారు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశం లో కళా కారులు పాగి వెంకన్న, మిమిక్రీ సుధాకర్, వెంకటేశ్వర్లుతో పాటు గాయకులు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా ఇంటర్నేషనల్ నర్సస్‌డే వేడుకలు



**ఖమ్మం మే13, ప్రభాత వార్త:** ఖమ్మం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ నర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగినాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్ల సేవలను కొనియాడారు. అనేక మంది రోగుల సమక్షంలో పని చేస్తున్నారు కాబట్టి వారికి సెలవుల సంఖ్యని పెంచాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలోమెడికల్ సూపరింటెండెంట్ ఎల్ కిరణ్ కుమార్ , టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ,టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ,టీఎన్జీవో జనరల్ సెక్రెటరీ కొనిదేనా శ్రీనివాస్ , టీజీవో జనరల్ సెక్రెటరీ మోదుగు యాలాద్రి , డాక్టర్ బి బాబు రత్నాకర్ , నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిరమ్మ , పార్వతమ్మ , సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు నర్సింగ్ ఆఫీసర్లు , టీఎన్జీవో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పాప కావాలంటే సంప్రదించండి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం, మే 13, ప్రభాత వార్త:** దత్తతకు పాప కావాలి అనుకుంటే తల్లితండ్రులు సంబంధిత ఆధారాలతో 30 రోజులలోగా సంప్రదించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 నెలల పాప జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం శిశు గృహ కేంద్రంలో ఉందని, పాపకు జన్మనిచ్చిన తల్లితండ్రులు సరైన సాక్ష్యాధారాలతో వార్త ప్రచురించిన 30 రోజులలోగా జిల్లా సంక్షేమ అధికారిని సంప్రదించాలని తెలిపారు.పాప తల్లితండ్రులు 30 రోజుల లోపు సంప్రదించని పక్షంలో పాపని అనాధగా ప్రకటించి, ప్రభుత్వంచే నిర్దేశించిన నియమ, నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగుతుందని, దత్తతకు ఆసక్తి గలవారు హెచ్‌టీటీపీఎస్:/సీఏఆర్ఏ.డబ్ల్యూసీడీ.జీవోవీ.ఇన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు స్మార్ట్ కౌన్సిలింగ్

**- టీజీ టీడబ్ల్యూ యూఆర్‌జేసీ (గర్ల్స్) ప్రిన్సిపాల్ రాణి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః

2025-26 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల గిరిజన కళాశాలలో ప్రథమ సంవత్సరానికి స్మార్ట్స్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు టీజీ టీడబ్ల్యూ యూఆర్‌జేసీ (గర్ల్స్) ప్రిన్సిపాల్ రాణి మగళవారం తెలిపారు. ఇటీవల పదవ తరగతి 2024-25 విద్యాసంవత్సరం పూర్తైన విద్యార్థినీవిద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 15, 16 తేదీల్లో భద్రాచలం వద్ద జరిగే స్మార్ట్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని కోరారు. ఈ నెల 15న ఉదయం 9గంటలకు బాలురకు ఈ నెల 16న ఉదయం 9గంటలకు బాలికలకు స్మార్ట్ కౌన్సిలింగ్ భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల) స్పాట్‌అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

అశ్వాపురం, ప్రభాతవార్త :



టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురంలో జరిగింది. జర్నలిస్ట్‌లందరు తమ సభ్యత్వాలు రెన్యూవల్ చేసుకొని సంఘం బలోపేతనికి కృషి చేసారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి మాట్లాడుతూ .. జర్నలిస్టల సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చి పరిష్కార దిశగా పట్టు పట్టే జర్నలిస్ట్ సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అన్నారు. జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు, అక్రెడెషన్, మెడికల్ బెనిఫిట్ ల కోసం కృషి చేసే సంఘం మన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అన్నారు. విశిష్ట అతిధి జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... జర్నలిస్ట్ సంఘలలో రాష్ట్రము లోనే టీడబ్ల్యూజేఎఫ్ బలమైనది అన్నారు. ఈ సారి సంఘం ఆధ్వర్యంలో జనరల్ ఇన్సూరెన్స్ కూడ అమలు చేస్తామన్నారు. జర్నలిస్ట్ లందరు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమం లో పినపాక డివిజన్ అధ్యక్షులు వెలమ రాజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సంపత్ రెడ్డి, సుదీర్ కుమార్,రాజు, జర్నలిస్ట్ లు రాధకృష్ణ, గోపినాధ్, అంజనరావు,లెనిన్, వెంకటరావు, మల్లారెడ్డి, అర్జున్, నాగరాజు, నరేష్,నగేష్, శ్రీనివాస్, భూక్యా సుభాష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో 3 స్థానంలో నిలిచిన తెలంగాణ బాలికలు

**- అభినందించిన రాష్ట్ర కబడ్డీ కార్యదర్శి ఉషిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు**

కామేపల్లి,మే 13 ప్రభాతవార్త:




మహారాష్ట్ర విదర్భ లో జరిగిన 51వ, జాతీయ స్థాయి జూనియర్ కబడ్డి చాంపియన్ షిప్ లో తె లంగాణ జూనియర్ బాలికలు మూడవ స్థానంలో నిలిచారు.తెలంగాణ కబడ్డి ప్ర ధాన కార్యదర్శి ఉషిరెడ్డి ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, ప్రె సిడెంట్ బి.తిరపయ్య, నల్లమల వెంకటే శ్వరరావు క్రీడాకారులను అభినందించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటీ లు వై.రామారావు,ఈ.రంగారా వు,రంగారావు,కే.రామనాథం, ఏ.కృష్ణ, ఎం.అంజయ్య,ఎం.రాము, పి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ డిపార్ట్‌మెంట్ సమీక్షా సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పీవోఏలు, ఆయా డిపార్టుంమెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ మాట్లాడుతూ.. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, అన్నిరకాల పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. ప్రతినెలా 5వ తేదీలోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, జి.నరేష్, సాయిశ్వేత, అరుణ్‌తేజ, వంశీకృష్ణ, లక్ష్మణరావు, మధు, నర్సింహారావు, ఎస్వీ.రావు, షాబుద్దీన్, సుబానీ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యాల ప్రయోజనాలకే లేబర్‌కోడ్‌లు

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః



కేంద్రప్రభుత్వం యాజమాన్యాల ప్రయోజనాలు, రక్షణకే లేబర్‌కోడ్‌లను ప్రవేశపెడుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో విస్తృతంగా పర్యటించి ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. యాజమాన్యాలకు లాభాల కోసం కార్మికవర్గాన్ని బీజేపీ ప్రభుత్వం బలిపీఠం ఎక్కిస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన 4లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లని పేర్కొన్నారు. ఈ నెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం మణుగూరు ఏరియా సింగరేణి కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌యువవికాసం ఎంపిక కమిటీ ప్రత్యేక సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః

మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజీవ్‌యువవికాస పథకం లబ్ధిదారుల ఎంపిక, పరిశీలన నిమిత్తం మండల స్థాయి ఎంపికకమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం వి.రామిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యప్రకాష్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధరఖాస్తులను గ్రామస్థాయిలో ప్రాథమిక స్క్రూటినీ నిర్వహించడం జరిగిందన్నారు. సిబిల్‌స్కోర్ వెరిఫికేషన్ కోసం అన్ని బ్యాంకులకు లబ్ధిదారుల ధరఖాస్తులు పంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను అనుసరించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, సామాజికంగా న్యాయం జరిగేలా 16మందిసభ్యులతో మండలస్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం, వ్యవసాయ అధికారి, వెటర్నరీ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






## అసాంఘిక శక్తులకు ఆశ్రయమివ్వోద్దు

**- సిఐ వెంకటేశ్వరరావు**

పినపాక ప్రభాత వార్త, మే 13:



అసాంఘిక శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు సూచించారు. మండలపరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన ఉమేష్ చంద్ర నగర్ ను మంగళవారం ఆయన సందర్శించారు. స్థానిక గిరిజనులతో అయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఆదివాసీలు అభివృద్ధి చెందాలని, విద్యా వైద్యం అందుబాటులో ఉంటాయన్నారు. అనుమానితుల గురించి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. టిజిపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంసీ క్వార్టర్లకు కౌన్సిలింగ్

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఎంసీ క్వార్టర్లకు జనరల్ కౌన్సిలింగ్ ప్రక్రియను మంగళవారం స్థానిక కమ్యూనిటీహాలు నందు హౌజ్ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖాళీగా ఉన్న 28 ఎంసీ క్వార్టర్లకు గాను 120మంది ఉద్యోగులు ధరఖాస్తు చేసుకున్నారని కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రకారం ఖాళీగా ఉన్న క్వార్టర్లను అధికారికంగా కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మేకల ఈశ్వర్, షాబుద్దీన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, బి.రాజేష్, శ్రీవైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 13 ః




ఈ నెల 9 నుంచి 11వరకు కొత్తగూడెం ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో నిర్వహించిన అధికారుల క్రికెట్ టోర్నమెంట్ 2025లో రన్నరప్‌గా నిలిచిన కొత్తగూడెం రీజియన్ అధికారుల టీమ్‌ను మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సర్వే అధికారి సర్వర్‌నబీ, పీబీ అవినాష్, బి.భరత్‌కుమార్, సాయిల సురేష్, బింధుసాగర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వల..

**వేట మొదలుపెట్టిన ప్రయివేట్ విద్యా సంస్థలు!!**

**రాయితీల పేరుతో ఉక్కిరిబిక్కిరి!!**

**విసిగిస్తూ వెంటాడుతున్న వైనం!!**

**పిల్లలను స్కూళ్లలో చేర్పిస్తేనే కొలువు.. ప్రయివేటు టీచర్లపై అడ్మిషన్ల కత్తి!!**

**జీతాల కోసం టీచర్లకు టార్గెట్లు**

*(పరకాల ప్రభాత వార్త)*

ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వల వేస్తున్నాయి. ఎల్ కేజీ, నర్సరీ తరగతులకు అడ్మిషన్ల కోసం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో టీచర్లు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్ల కోసం వెంట పడుతున్నారు. పాఠశాల టీచర్స్ ప్రతినిధులు ఏకంగా గ్రామాల్లో మధ్యవర్తులను పెట్టుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పాఠశాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లు సేకరించి మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ లు, ఫోన్లు చేస్తూ విసిగిస్తూ వెంటాడుతున్నారు.రాయితీల పేరుతో బుట్టలో వేసుకునే ప్రయత్నాలువిద్యార్థుల స్థాయిని బట్టి అడ్మిషన్లు సేకరిస్తున్నారు. కుటుంబం ఆర్థిక పరిపుష్టత లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసైనా మంచి కాలేజీలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు యోచిస్తున్నారు. దీనిని క్యాష్ చేసుకునేందుకు కార్పొరేట్, ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విద్యార్థులను ఎలాగైనా తమ పాఠశాలలో చేర్చుకునేందుకు ఇంటింటా ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా అప్పుడే ప్రచారం మొదలు పెట్టారు. బుట్టలోవేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పాఠశాలలో ఉత్తమ బోధనతో పాటు ఫలానా ప్రత్యేకతలు ఉన్నాయని, చేరితే రాయితీలు ఇస్తామని ఊదరగొట్టేస్తున్నారు. విద్యార్థుల చిరునామా, ఫోన్ నెంబర్లను ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, ఆయా పాఠశాలల నుంచి ఇప్పటికే సేకరించారు. విద్యార్థి మార్కులు, కుటుంబ ఆర్థిక స్థోమతను తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు విద్యాసంస్థల ప్రతినిధులు స్థానికంగా నియమించుకున్న మధ్యవర్తుల ద్వారా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళుతున్నారు. తమ కళాశాలలోచేర్చితే ఫీజు రాయితీ ఇస్తామని, సౌకర్యాలు కల్పిస్తామని, పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని, ఆలస్యం చేస్తే సీట్లు దొరకవని ఉపన్యాసిస్తున్నారు.ఉపాధ్యాయులతో తల్లిదండ్రులకు గాలంమరో వైపు ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం.. కొన్ని స్కూళ్లలో ఏడాదికి కేవలం రూ.10 నెలలు మాత్రమే జీతాలు చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. కాదు, కూడదంటే ఉద్యోగాలు వదిలేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. 2 నెలలపాటు జీతాలు అందక కుటుంబాలను నడపటానికి టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సెలవుల్లో సైతం కొత్త అడ్మిషన్ల వేటలో పడాల్సిందే. అనుకున్న టార్గెట్ సాధించాల్సిందే.చెప్పేది ఒకటి! చూపించేది మరొకటి!స్కూళ్ల ప్రత్యేకతలను గ్రాఫిక్స్ లో చూపించడంతో పేరెంట్స్ ఆకర్షణకు లోనవుతున్నారు. డైలీ టెస్ట్ లు, ప్రతి రోజూ స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ,ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్, ఆటపాటలతో పాటు కరాటే, కల్చరల్ ప్రోగ్రాం అంటూ స్టాఫ్ పేరెంట్స్ కు వివరిస్తున్నారు. స్టూడెంట్స్ స్కూళ్లలో చేర్పించుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకూ కేవలం స్కూల్ ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, బుక్స్ ఫీజు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలు ఆన్ లైన్ లో ఫిక్స్ చేసిన ఫీజులని చెబుతున్నారు. దీంతో పిల్లలను చేర్చిన టీచర్ల పై పేరెంట్స్ ఒత్తిళ్లు పెరుగుతుండడంతో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై మండల విద్యాశాఖ దృష్టి పెట్టి టీచర్ల పై వేధింపులు నిరోధించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ప్రయివేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు అందుతున్న ముడుపుల వల్లే చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*మే 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

కాలేశ్వరం పుణ్యక్షేత్రంలో సరస్వతీ నది పుష్కరాలు మే 15 నుండి 26 వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా పుష్కర నది స్నానాలతో పునీతులు కావడం కోసం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు కాలేశ్వరం కి తరలివచ్చే అవకాశం ఉంది అని రీజనల్ మేనేజర్ బి విజయభాను తెలియజేశారు. ఈ పుష్కరాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ లోని 9 డిపోల నుండి బస్సులు కాలేశ్వరం కి నడపడం జరుగుతుంది అని డి. విజయభాను అన్నారు.వివిధ డిపోల నుండి కాలేశ్వరం కి నడపబడే ప్రత్యేక బస్సుల వివరాలుఈనెల మే 15వ తేదీన 63 బస్సులు, 16వ తేదీన 63 బస్సులు, 17వ తేదీన 63 బస్సులు, 18వ తేదీన 70బస్సులు, 19 వ తేదీన 70బస్సులు,20 వ తేదీన 63బస్సులు, 21 వ తేదీన 63బస్సులు, 22 వ తేదీన 63బస్సులు, 23 వ తేదీన 63బస్సులు,24 వ తేదీన 63బస్సులు, 25 వ తేదీన 75బస్సులు, 26 వ తేదీన 75బస్సులుమొత్తం 790 బస్సులతో 1580 ట్రిప్పులు హైదరాబాద్ హనుమకొండ నుండి ,పరకాల, భూపాలపల్లి, జనగామ ,తొర్రూరు, నర్సంపేట మహబూబాద్ డిపోల నుండి ప్రయాణికుల రద్దీ కి బస్సులు నడపడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో ప్రత్యేక చార్జీలు చేయడం జరుగుతుంది అని అన్నారు. కావున ప్రయాణికులు అందరూ సరస్వతీ నది పుణ్య తీర్థ దర్శనానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించగలరని మీ ప్రయాణాన్ని సుఖవంతంగ, సురక్షి త ప్రయాణంగా మలుచుకోగలరని ఆశిస్తున్నామని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో పుష్కర స్నాన ప్రయాణికులకు తెలియజేశారు.



# నేడు హనుమకొండకు ప్రపంచ సుందరీమణుల రాక

**భారీ భద్రత ఏర్పాట్లుసెక్యూరిటీ దృష్ట్యా హనుమకొండ**

**సిఐ సతీష్ బృందం ఇంటింటి సోదాలు**

*మే 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

నేడు నగరానికి ప్రపంచ సుందరీమణులు వస్తున్న సందర్భంగా హనుమకొండ సిఐ సతీష్ నాయకత్వంలో ఎస్సై ల బృందం నాలుగు టీం లుగా ఏర్పడి హనుమకొండ పరిసర ప్రాంతాలైన వేయి స్తంభాల గుడి, కాపువాడ, ఏనుగుల గడ్డ, హనుమకొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేయడం జరిగింది. ముఖ్యంగా వేయి స్తంభాల గుడిని ప్రపంచ సుందరీమణులు సందర్శించ నున్నందున ఈ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు ఉన్నారా అనే అనుమానంతో సోదాలు చేయడం జరిగిందని హనుమకొండ సిఐ సతీష్ తెలియజేశారు. ప్రపంచ సుందరిమల రాక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.



# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సాయిని రవీందర్

*మే 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*


మున్నూరు కాపు సంఘం గౌరవ సలహాదారులు ముఖ్య సలహాదారులైన పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి టి మున్నూరు కాపు సంఘం అని పేరు పెట్టడం జరిగింది అని రాష్ట్ర గౌరవ సలహాదారులు పుప్పాల రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా సాయిని రవీందర్ ను ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర కోశాధికారిగా కూరపాటి పూర్ణ సంపత్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సురేందర్ ను ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. అలాగే హనుమకొండ వరంగల్ జిల్లా కమిటీలు కూడా వేయడం జరిగింది అని పుప్పాల రజనీకాంత్ తెలియజేశారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి చేపట్టాలని సిఎండికి వినతి..



**ఇల్లందు అర్బన్, మే 13, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియాలోని జెకె5 ఓసి విస్తరణ పూసపల్లిలో బొగ్గు తీసే పనులను సింగరేణికి అప్పగించాలని ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎండి. నజీర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందులో సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 134 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లందు నేడు రెండు ఓపెన్ కాస్ట్ లకే పరిమితమైందన్నారు. జెకె 5 ఓపెన్ కాస్ట్ బొగ్గు నిక్షేపాలు దగ్గర పడుతుండడంతో ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయనున్నారని తెలిపారు. పూసపల్లిలో తీయబోయే ఓసి పనులు సింగరేణి సంస్థ తీయడం ద్వారా కార్మికులు ఇక్కడే పని చేసే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా కోయగూడెం పిట్ 3 పనులను ప్రైవేటు సంస్థలకు కాకుండా సింగరేణి ద్వారానే పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు జెకే ఓపెన్ కాస్ట్ కాలపరిమితిని పెంచి ఇల్లందు ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఇల్లందు ఏరియా ప్రధాన హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈసీజీ, 2డి ఎకో తదితర నూతన పరికరాలను, అనుభవజ్ఞులైన టెక్నీషియన్ లను, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలన్నారు. ఎస్ అండ్ పిసి, సివిల్ డిపార్ట్మెంట్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నూతన ఓసి ద్వారా నిర్వాసితులు కానున్న వారికి మెరుగైన ప్యాకేజీ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ముస్తఫా తదితరులు ఉన్నారు.

# గిరిజన గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్

**కారేపల్లి మే 13 ప్రభాతవార్త :**

2025 - 2026విద్యా సంవత్సరానికి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఇంటర్లో ప్రవేశానికి ఈ నెల 15వ తేదీన బాలురకు 16వ తేదీన బాలికలకు భద్రాచలం గిరిజన గురుకుల బాలికల కళాశాల యందు అడ్మిషన్స్ కు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గిరిజన గురుకుల పాఠశాల గాంధీనగరం ప్రిన్సిపాల్ గుగులోతు హరికృష్ణ తెలిపారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ బైపిసి హెచ్ ఇ సి ఒకేషనల్ గ్రూపులలో మొదటి సంవత్సరం సీట్ల భర్తీ కోసం భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్ ఆదేశాలతో ఆర్సీవో బి.అరుణ కుమారి పర్యవేక్షణలో ఉంటుందన్నారు. సింగరేణి మండలం గాంధీ నగరం కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులో ఖాళీలు ఉన్నాయన్నారుస్పాట్ కౌన్సిలింగ్ కు వచ్చే విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా టీసీ, ఎస్ఎస్సీ మెమో, స్టడీ కండక్ట్, కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, 6పాస్ ఫోటోలు తీసుకుని రావాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

దమ్మపేట రూరల్ ,మే 13 ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల దమ్మపేటలో 2025 26 సంవత్సరానికి గాను స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ పూజెం వీరస్వామి ప్రకటన ద్వారా తెలిపారు. ఈనెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు భద్రాచలం గురుకుల జూనియర్ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎంపీసీ 40, బైపీసీ 40 సీట్లు భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం 98858 71670, 9963067033 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# గురుకుల పాఠశాలకళాశాలలో ఈ నెల 15, 16న స్పాట్ కౌన్సిలింగ్

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



2024 – 25 విద్యా సంవత్సరంలో ఇటీవలే పదవ తరగతి పూర్తయిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 15, 16 వ తేదీలలో భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు) నందు ఉదయం తొమ్మిది గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ మరియు అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 1)ఆర్ జె సిసి ఓ ఈ దమ్మపేట సిఇసి (గ్రూపులకు,2) యు ఆర్ జె సి దమ్మపేట, ఎంపీసీ బైపిసి (గ్రూపులకు,3)ఆర్ జె సిసి ఓ ఈ కిన్నెరసాని డ్యాం సైట్ సిఇసి, ఏటి, ఈటి (గ్రూపులకు,4) యు ఆర్ జె సి కిన్నెరసాని డ్యాం సైడ్ ఎంపీసీ, బైపీసీ (గ్రూపులకు, 5) ఆర్ జె సి గుండాల, ఎంపీసీ, బైపిసి, సిఇసి (గ్రూపులకు, 6) యు ఆర్ జె సి గుండాల, సింగరేణి, తిరుమలాయపాలెం ఎంపీసీ బైపీసీ (గ్రూపులకు,7) ఆర్ జె సి కృష్ణ సాగర్, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసి (గ్రూపులకు ఈనెల 15 నాడు బాలురకు కౌన్సిలింగ్ మరియు అడ్మిషన్ ప్రక్రియ జరుగునని, అలాగే ఈనెల 16 నాడు బాలికలకు 1) ఆర్ జె సిసి ఓ ఈ భద్రాచలం సీఈసీ, హెచ్ఈసి, పి ఎస్ టి టి, సి ఎస్, ఏటి (గ్రూపులకు,2) యు ఆర్ జె సి భద్రాచలం, ఎంపీసీ బైపీసీ (గ్రూపులకు,3) ఆర్ జె సి సుదిమల్ల ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి (గ్రూపులకు,4) యు ఆర్ జె సి సుదిమల్ల, మణుగూరు, కొత్తగూడెం, వైరా ఎంపీసీ, బైపీసీ (గ్రూపులకు, 5) యు ఆర్ జె సి అన్నపురెడ్డిపల్లి, హెచ్ఈసి, సీఈసీ (గ్రూపులకు, 6) ఆర్ జె సి అంకంపాలెం ఎంపీసీ బైపీసీ సీఈసీ హెచ్ఇసి గ్రూపులకు సంబంధించి కౌన్సిలింగ్ మరియు స్పాట్ అడ్మిషన్ జరుగునని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల గిరిజన విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పూర్తయిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో భద్రాచలంలోని గిరిజన గురుకుల కళాశాలకు తప్పకుండా హాజరుకావాలని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ అరుణకుమారి తెలిపారు.

# రజితను ఆశీర్వదించిన రాంబాబు, వీరన్న

కామేపల్లి,మే 13 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో తాడే బోయిన ప్రసాద్ నాగమణి దంపతుల కనిష్ట పుత్రిక నూతన వధువు రజిత ను ఐఎన్ టియుసి ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం జిల్లా కార్యదర్శి బత్తుల రాంబాబు, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీర న్నఆశీర్వదించారు. మంగళవారం రజిత ప్రధాన వేడుకలో పాల్గొని వారు ఆశీర్వ దించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రా మస్తులు, కాలనీవాసులు, ఐ ఎన్ టి సి శ్రేణులు, వడ్డెర సంక్షేమ సంఘం నాయ కులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొ న్నారు.

# వరిలో చల్లే పద్ధతులు పాటించాలి

**- పంటమార్పిడి చేయాలి**

దమ్మపేట, మే 13 ప్రభాతవార్త:



వరిలో వెద జల్లే పద్ధతులు పాటించి నీటిని ఆదా చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం దమ్మపేట మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ జమ్మమ్మ, డాక్టర్ శిరీషల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు సోదరులందరూ వానాకాలం పంట సాగుకు సమాయత్తం కావాలని, వేసవిలో పచ్చి రొట్ట పూర్లు, జీలుగ, పిల్లి పెసర, జనుము పండిరచి తరువాత నెలలో కలియదున్నడం వల్ల నేలలోని సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని అలాగే ప్రతి ఒక్క రైతు తమ పొలంలో ఫామ్ పాండ్ తయారు చేసుకుని నీటి సంరక్షణ చేయాలని సూచించారు. పొలంలో కొంత భాగంలో మునగ సాగు చేయడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని అన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులందరూ నేరుగా వరి చల్లే పద్ధతులు పాటించి నీటి ఆదా చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ కూలీల కొరతను దృష్టిలో పెట్టుకొని రైతులు పంట సాగులో మార్పులు చేసుకోవాలని, కాలానికి తగ్గట్టు ప్రస్తుతం నెలకొన్న నీటి కొరత, నేల కాలుష్యం, కూలీల కొరతను అధిగమించే పంట సాగు పద్ధతులను రైతులు పాటించాలని కోరారు. అనంతరం ఉద్యాన అధికారి సందీప్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అందచేస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. ముఖ్యంగా సూక్ష్మ నీటి పారుదలకు డ్రిప్ ఇరిగేషన్, ఆర్గానిక్ ఫార్మింగ్ మొదలవాటు గురించి రైతులకు అవగాహన కల్పించారు. దమ్మపేట పశువైద్య శాఖ నుండి డాక్టర్ తేజ రాణి వ మాట్లాడుతూ వేసవిలో పశుపోషణ, పశు సంపద రక్షణ గురించి తెలియజేశారు. వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి, సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి, సాగునీటిని ఆదా చేయండి, భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, రైతులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం... ఒకే ఎన్నికపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:

మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒకే దేశం.. ఒకే ఎన్నిక కార్యక్రమంపై అవగాహన చర్చావేదిక నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వ్యాపారస్తులకు మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడానికి తద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి వివిధ స్థాయిలో ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల కమీషన్ నిర్వహించే ఎన్నికలను సాధారణ ఎన్నికలు అంటారని అన్నారు. ఇవి పార్లమెంట్ ఎన్నికలు, శాసనసభ ఎన్నికలు, జెడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. అయితే ఇవన్నీ భారతదేశంలోని పలు రాష్ట్రాలలో వేర్వేరు సమయాల్లో ఎనన్నికలు జరుగుతాయని దీని వల్ల చాలా ఖర్చు, సమయం వృధా అవుతుందని, అంతే కాకుండా ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతాయని అన్నారు. ఈ క్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా సమయం ఆదా కావడంతో పాటు ప్రజాధనం వృధాకాకుండా ఉంటుందని పేర్కొన్నారు. దీనికి మద్దతు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




# గండుగులపల్లి పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, మే 13 ప్రభాతవార్త:



మండలంలోని గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. 20252026 విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలలో మరిన్ని మెరుగైన వసతుల కల్పనలో భాగంగా లో విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల భవనాలు తాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల విద్యుత్ వ్యవస్థ, పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను అనుసరించి తరగతి గదుల అవసరం తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందే విధంగా పాఠశాలల్లో అవసరమైన వసతులను కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యా అభివృద్ధి పథకాల అమలును సమర్థవంతంగా విద్యార్థులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్లపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఊట్లపల్లిలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర నాగాంజలి వానాకాలం సాగుకు సమాయత్తం కావటానికి అనుగుణంగా వేసవి దుక్కులు, రసాయనిక ఎరువులు వినియోగం, పంట మార్పిడి, పంటమార్పిడి, డ్రిప్ విధానం గురించి తెలియజేశారు. యాంత్రిక సాగు, వ్యవసాయ వ్యర్థాలతో ఎరువులు తయారీ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా రసాయన ఎరువులను సిఫారసు చేసిన మేరకు వినియోగించి నేల సారాన్ని కాపాడాలని మరో శాస్త్రవేత్త పి చరాన్సీ రాణి వివరించారు. సేంద్రియ ఎరువులు అయిన పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. విత్తన రశీదులు భద్ర పరుచుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ మండల అధికారి శివ ప్రసాద్ మట్టి నమూనాలను సేకరించే పద్ధతి గురించి వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి వ్యవసాయ అభివృద్ధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి, పురుగు మందులు వాడకంపై అవగాహన కల్పించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అశ్వారావుపేట అధ్యక్షులు సీ హెచ్ సత్యనారాయణ పచ్చిరొట్ట విత్తనాల సరఫరా, ఎరువులు లభ్యతను తెలిపారు. హార్టికల్చర్ ఆఫీసర్ బి వేణు మాధవ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ లో పోషకాలు లేమి, ఎలుకలతో సాగు పై ప్రభావం, వివిధ పండ్ల తోటలకు ప్రభుత్వం అందించే సబ్సిడీపై వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వినయ్ కుమార్, వ్యవసాయ విద్యార్థులు నాగలక్ష్మి, విజయ్, వరప్రసాద్, శివప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు మానవతా దృక్పదంతోనే నిల్వ చేసుకోవాలి

- రైతులను ఇబ్బందులు పెట్టొద్దు
- జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి

**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**




తల్లాడ మండలంలో రైతు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు మానవతా దృక్పదంతోనే నిల్వ చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పది వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వరంగల్ జిల్లాకు తరలించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ చేసే సామర్థ్యం ఉండగా ఇప్పటి వరకు లక్షా ముప్పై ఆరు వేల సరఫరా చేయడం జరిగిందని గుర్తు చేశారు. కుర్నవల్లి సొసైటీ పరిధిలో 25 వేల ధాన్యం బస్తాలు కాటాలు వేసి సిద్దంగా ఉన్నాయని అకాల వర్షాలతో నష్టపోయే పరిస్థితి ఉండగా ధాన్యం నిల్వ చేసేందుకు అవకాశం లేదని మిల్లర్లు ఆరోపించగా ఎలాగైన రైతులకు ఇబ్బంది లేకుండా వర్షాలొస్తే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున బుధవారం సాయంత్రం వరకు పది లారీల ధాన్యానైనా నిల్వ చేసుకోవాలని కల్లూరు ఆర్డిఓ, డిఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం చందన్‌కుమార్, తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జవ్వాజి చిన్న నగేష్, పెద్ద నగేష్, బండారి నరసింహారావు, సివిల్ సప్లై ఆర్ఐ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరి కోసం మంత్రి పొంగులేటికి వినతి

- దశలో వారీగా ఇళ్ల కేటాయింపు
- సానుకూలంగా స్పందన
- మాదారం అభివృద్ధికి కృషి చేస్తా..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కారేపల్లి మే 13 ప్రభాతవార్త:**





సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల కుల పెద్దలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మాదారం గ్రామంలో నివసిస్తున్న బుడిగజంగాలు అనేకమంది ఇల్లు లేక డేరాలు వేసుకొని నివసిస్తున్నారు. అయితే ఇటీవల కొందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా మరికొందరికి రాకపోవటంతో పలువురు కుల పెద్దలు మంత్రిని కలిశారు. సమస్యలను మంత్రికి వివరించారు. ఇటీవల 18 విద్యుత్ స్తంభాలు హ్యాండ్ బోరు జంగాల కాలనీకి మంత్రి సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు తోపాటు మాదారం పెద్ద చెరువు కట్ట నుండి చీమల వారి గూడెం వరకు నాలుగు కోట్ల 30 లక్షలు. .కొత్త తండా ,మాదారం గ్రామం వరకు రెండు కోట్ల 50 లక్షలతో వీటి రహదారి పనులకు సంబంధించి ప్రతిపాదనలను అందజేశారు. అనంతరం మంత్రి అనుమతితో జిల్లా కలెక్టర్ మజముల్లా ఖాన్ ను కలవడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తుమ్మోజు రామ్మూర్తిజంగాల కుల పెద్ద పస్తం వెంకటేష్ చెన్నూరి వెంకన్న కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**




మే నెల 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకన్న, జి. రామయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన ట్రేడ్‌యూనియన్ సెంటర్‌ఆఫ్ ఇండియా తల్లాడ, ఏన్కూరు ఏరియా కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడి బిజేపి ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తల్లాడ, ఏన్కూరు ఏరియా కమిటి అధ్యక్ష కార్యదర్శులు షేక్ లాల్‌మియా, ఏరియా కమిటి సభ్యులు నాగయ్య, కిషోర్, టి. శ్రీను, బడే మియా, పుల్లారావు, రాఘవ, రమణ, రాఘవ, వెంకటేశ్వర్లు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ధాన్యం కాటా వేసి సిద్దంగా ఉంచగా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. నాలుగు రోజుల క్రితం కుర్నవల్లి రైతులు తల్లాడ వచ్చి ఆందోళన చేశారు. ధాన్యం సంచుల కొరత ఉందని కాటాలు వేసిన ధాన్యం మిల్లులకు తరలించగా కోత విధిస్తున్నారని ఆందోళన చేయగా తహశీల్దార్ వి. సురేష్ కుమార్ రైతుల వద్దకు వచ్చి రైతుల సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరింపజేస్తామని రైతులు శాంతించారు. రైతులకు ఏఐకెఎస్ రైతు సంఘం, సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో జేసి కుర్నవల్లి వెళ్ళి రైతుల సమస్యలను అడిగి తెలుసకుని వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

## భట్టిని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



**తల్లాడ, మే 13, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో తల్లాడ మండల సీనియర్ నాయకులు కాపా అపయ్యను తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కను పరామర్శించి, వారి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. తల్లాడ మండలంలోని జరిగే రాజకీయ విషయాల గురించి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, తల్లాడ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, భూక్య అంజయ్య, కేతేపల్లి భాస్కరరావు, గుండ్ల వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# స్నానాల లక్ష్మీపురంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**వైరా,మే13,ప్రభాతవార్త:**



వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంగళవారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి భట్టివిక్రమార్క అధికారులు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో కొద్దిసేపు ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం

- సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- రైతు సంఘాల నాయకులు పిలుపు

**కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:**



అఖిలపక్ష రైతు సంఘం, తెలంగాణ రైతు సంఘం సంయుక్త కామేపల్లి మండల కమిటీ ఆ ధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తె లంగాణ రైతు సంఘం మండల అధ్యక్షు లు రాయల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రమైన కామే పల్లిలో జరిగింది. ఈనెల 20న నిర్వహిస్తు న్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్ర దం చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం తా సిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీవో పి. ప్రభా కర్ రెడ్డి లకు సమ్మె నోటీసులను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలం గాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు ఆంతోటి అచ్చయ్య, మల్లెం పాటి శ్రీనివాసరావు, కిసాన్ సెల్ మండ ల అధ్యక్షులు వరికొల్లు సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడేపల్లి రవి, వ్యవ సాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయ కురాలు ఏపూరి లతా దేవి, తెలంగాణ రై తు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాస్, మంగీలాల్, మల్లెంపాటి శ్రీని వాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని వి జయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు స్వయం ఉపాధి పథకం ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన కమిటీలతో సమన్వయం చేసుకొని అర్హులైన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు చేరే విధంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీలో నియమించబడ్డ పరిశీలన కమిటీ (ఐటీడీఏ యూనిట్) అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ నుండి రాజీవ్ యువ వికాసం పథకం నకు సంబంధించి లబ్ధిదారుల దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారుల ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరిశీలన కమిటీ మెంబర్లతో సమన్వయం చేసుకొని స్క్రూటిని సమయములో తీసుకోవలసిన చర్యల గురించి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ ద్వారా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనకు నియమించబడ్డ పరిశీలన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకానికి 21, 792 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని, 22 మండలాల్లో మరియు నాలుగు మున్సిపాలిటీలలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను ప్రత్యేకంగా నియమించిన పరిశీలన కమిటీతో ఐటీడీఏ ద్వారా నియమించిన పరిశీలన అధికారులు వారి వారి పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలలో, మునిసిపాలిటీలలో దరఖాస్తుల స్క్రూటిని సమయంలో తప్పకుండా హాజరై అర్హులైన లబ్ధిదారుల ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ ఒక్క దరఖాస్తును విస్మరించకుండా పరిశీలన కమిటీ ద్వారా సంబంధిత బ్యాంకులకు సరైన సమయంలో అందజేసే విధంగా కృషి చేయాలని అన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం

ఖమ్మం కల్చరల్ మే 13 ప్రభాతవార్త:




ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యంగుల సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన మూడు నెలల ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యావేత్త డా. మామిడాల శివ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం అని కంప్యూటర్ శిక్షణతో ఉద్యోగాలలో రాణించ వచ్చని అన్నారు. కంప్యూటర్ స్కిల్స్ ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న నిర్వాహకులను మరియు సమర్థనం దివ్యంగుల సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా శిక్షణ కొనసాగుతుందని సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. 25 మంది మహిళలకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కోర్సులో చేరిన వారికి బ్యాగ్, మెటీరియల్, నోట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వర్చుటెల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధకులు రచ్చ సతీష్ మోహన్, ట్రైనర్ కల్లెపు అఖిల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు..

సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త :




రోజురోజుకి యాసవి ఉష్ణోగ్రతలు తీవ్రతరం కావటంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇతర ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో " చలి వేంద్రం " ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పింగళి శామ్యూల్ మానుకోట ప్రసాద్ వైద్యులు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి...

**- కష్టపడ్డ వారికి స్థానిక సంస్థల్లో అవకాశం...**

**- ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఎమ్మెల్యే, పార్టీ అబ్జర్వర్**

సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గ్రామస్థాయి నుంచి బూతు లెవలు వరకు అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, అబ్జర్వర్ మాట్లాడుతూ పాత కొత్త అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండికాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా బలపడే విధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తు ఉంటుందని, గ్రామస్థాయి నుంచి బూతు లెవల్ మండల స్థాయి లలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసుకొని పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీల్లో ఎక్కువ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ఇప్పటి నుంచే నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలం నుండి ఈనాటి వరకు పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి పార్టీలో వారికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ తాము అండదండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి కల్లూరు ఏఎంసి ఛైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజా చౌదరి సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు ఏం సూర్, పెనుబల్లి తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పి వెంకటేశ్వరరావు కాపా సుధాకరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ తోట సుజలా రాణి పార్టీ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మినేని ప్రసాదు పింగళి శామ్యూల్ ఎండి కమల్ పాషా నియోజకవర్గంలోని పలు మండలాల్కి చెందిన నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.




## ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- అఖిలపక్ష పార్టీల నేతలు...**



సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త :

ఈనెల 20వ తారీఖున దేశవ్యాప్తంగా జరవ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సత్తుపల్లి విశ్వశాంతి స్కూల్లో అ ఖిలపక్ష నేతలు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ సిఐటియుజిల్లా నాయకులు సర్వేశ్వరరావు టి యు సి ఐ. నాయకుల శరత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి సింగం నరసింహారావు సిఐటియు రాష్ట్ర నాయకులు చలమాల విటల్ టి యు సి ఐ రాష్ట్ర నాయకులు వెంకన్న పాల్గొని మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేకాలు అనుసరిస్తున్నదని విమర్శించారు. భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ హక్కుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చిందని ఎందువల్ల కార్మికులు సంఘం కోల్పోతున్నారని కేంద్రం వెంటనే నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని ఇది దేశ భద్రతకు ముప్పుగా పరిణమిస్తుంది అని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కార్మిక చట్టాలను పరిరక్షించడం కోసం మే 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అంగన్వాడి మధ్యాహ్న భోజనం ఆశ తదితర రంగాల్లో కోటి మందికి పైగా స్కీం వర్కర్లు పనిచేస్తున్నారని వీరందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త లేబర్ కోడ్లు వల్ల ఈ దేశ కార్మిక వర్గం పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని కార్పొరేట్ కంపెనీలకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని కోరారు. రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని , ఉపాధి హామీ రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. 20వ తేదీ జరిగే సమ్మె లో సంఘటిత అసంఘటిత కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మోరంపూడి పాండురంగారావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్ సత్తనపల్లి సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడక మల్ల యోబు ఏఐటియుసి టి రామారావు కె బసవయ్యనాయకులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ యూనియన్ నాయకులు కంచి శ్రీనివాసరావు కనపర్తి మాల్యాద్రి షేక్ రహీమ్ తుల్లా మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ యూనియన్ నాయకురాలు మహాదేవ లక్ష్మి సత్యవతి వసంత వెంకటలక్ష్మి .సీత హమాలి వర్కర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వలి. సైదా ఆటో .మస్తాన్. యాకోబు .రాము సింగరేణి ఓబి కార్మికులు. రవి .వెంకటేష్ .బాజీ పి పివెంకటేష్. పవన్. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాసాగరంలో ట్రాక్టర్‌లు, మోటార్ సైకిళ్ళతో భారీ ర్యాలీ

**- అమర జవానుల త్యాగం చిరస్మరణీయం**

**- బిజేపి జిల్లా నేత కోటి హనుమంతరావు వెల్లడి**



నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్తః

భారతదేశ రక్షణ కోసం అసువులు బాసిన అమర వీరజవానుల త్యాగనిరతికి నివాళులు అర్పిస్తూ హనుమాన్ చాలీసా భక్తబృందం, బిజేపి జిల్లా నాయకుడు కోటి హనుమంతరావు, రైతు నాయకుడు గుడవర్తి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో భక్తులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు కాశాయ జండాలు, జాతీయ జండాలను చేతపట్టుకుని మంగళవారం అనాసాగరం గ్రామం నందు ట్రాక్టర్‌లు, మోటార్ బైక్‌లతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అమర్‌రహే, అమర్‌రహే, వీరజవాన్ అమర్‌రహే, భారతమాతకు జై, జై భారత్ అంటూ వారు నినాధాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా నాయకుడు కోటి హనుమంతరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు మురళీనాయక్, సబ్‌ఇన్స్‌పెక్టర్ ఇంతియాజ్‌ల త్యాగం చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. భారత సైన్యంతో పాకిస్తాన్ సైన్యం యుద్ధం చేయలేక తోకముడుకుని పారిపోయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామంకు చెందిన ప్రముఖులు నున్నా వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు, జోగుపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.. ఉన్న గుడిసె తొలగించమంటే తొలగించం..

**- న్యాయం చేయాలంటూ ఆ కుటుంబం వేడుకుంటుంది**

ములకలపల్లి మే 13 ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇల్లు మంజూరైయ్యిందని చెప్పి ,ముగ్గుపోసేందుకు వీలుగా ఉంటుందని ఉంటున్న పూరిగుడిసెను తొలగించమంటే తొలగించం. ఇప్పుడు నీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదంటున్నారని ఓ మహిళ పంచాయతీ కార్యదర్శి మీద స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం చర్చానీయ్నా శమైంది. వివరాల్లోకి వెళ్తే ములకలపల్లి మండలం,సీతాయిగూడెం పంచాయతీ,నల్లముడి గ్రామానికి చెందిన లవుడియా సాలెమ్మ సురేష్ దంపతులకు ఇద్దరు సంతనంతో నల్లమూడి గ్రాములో నివాసం ఉంటున్నారు. లంబాడ తెగకు చెందిన నిరుపేదలైన ఈ కుటుంబం గ్రామములో పూరి గుడిసెలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో అందరితో పాటు సాలెమ్మ కూడా ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంది.ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అధికారులు మొదటి విడతలోనే లవుడియా సాలెమ్మ కు ఇల్లు మంజూరు చేయడంతో తాను నివాసం ఉంటున్న గుడిసెను పీక్కోని పక్క నిర్మాణం వేసుకొనేందుకు గంపెడు ఆశతో ఎదురుచూస్తుంది.ఇంతలో స్థానిక పంచాయతీ కార్యదర్శి మీపేరు మీద వచ్చిన ఇల్లు రద్దు అయిందని చెప్పడంతో తన ఆశలన్నీ అడిఆశలైయాయి. దింతో సాలెమ్మ కనపడిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకుల దగ్గరికి వెళ్తూ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలంటూ వేడుకుంటుంది.





**- ఇల్లొచిందన్నారు.. తీరా ఇల్లు తొలగించిన తరవాత మీకు రాలేదంటున్నారు**

పంచాయతీ కార్యదర్శి తమ వద్దకు వచ్చి ని పేరుమీద ఇల్లు వచ్చింది.ముగ్గ పోసుకునెందుకు సిద్ధంగా ఉండలని చెప్పడంతో తాము ఉంటున్న పూరి గుడిసెను పీక్కోని గొడ్ల పాకలో తలదాచుకుంటున్న ఇప్పుడు పంచాయతీ కార్యదర్శి ని పేరుమీద వచ్చిన ఇల్లు రదయిందంటున్నారు.ఎం చేయాలో పాలు పోక నిలువ నీడ లేక వారం రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదు.జిల్లా అధికారులు స్పందించి నాకు ఇల్లు ఇప్పించాలి.

**ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి లక్ష్మీనారాయణని ప్రభాతవార్త వివరణ కోరగా..**

సాలెమ్మ పేరుమీద పొడుభూమి ఉన్నట్లు మాకు ముందు చెప్పలేదు. అధికారుల విచారణలో భూమి ఉన్నట్లు తేలడంతో సాలెమ్మ పేరును రద్దు చేశారు. సాలెమ్మ ఉంటున్న ఇల్లును తొలగించమని నేను చెప్పలేదు.పంచాయతీ లో మొత్తం 52 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనాయి.వాళ్లందరికీచెప్పకుండా సాలెమ్మ వాళ్ళకే ఇల్లు తొలగించమని ఎలా చెప్తాను.వాళ్ళు కావాలనే నా మీద ఆ సత్య ఆరోపణలు చేస్తున్నారు.సాలెమ్మ పేరుమీద వచ్చిన ఇల్లు తొలగించఢం లో నా ప్రమేయం లేదు.

# మహోత్సవ కార్యక్రమంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు

**- ఆధ్యాత్మిక జీవనం మానవాళి అభివృద్ధికి తొలి మెట్టు**

**- బత్తుల రాంబాబు, రాయల వీరన్న**

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:



ఐఎన్‌టియు సి ఫీల్డ్ అసిస్టెం ట్ల సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి బత్తుల రాంబాబు, వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న మంగళవారం ఏన్కూ రు మండలం తిమ్మారావుపేట గ్రామంలో కుంచపు వారి కు టుంబ కులదైవమైన ఉప్పల మ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి మహో త్సవ కార్యక్రమాలలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజించారు.అ మ్మవారిని సకల ప్రజలను సు ఖశాంతులతో ఆయురారో గ్యాలతో వర్ధిల్ల చేయాలని ఈ సందర్భంగా అమ్మవారిని వా రు వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏన్కూరు మం డలం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అ ధ్యక్షులు దేవుళ్ళ ఎల్లయ్య, గ్రామ బాధ్యులు సీతారాము లు,మాజీ ఉప సర్పంచ్ చల్ల కోటి, గద్దలగూడెం ఫీల్డ్ అసి స్టెంట్, మద్దులపల్లి అ ఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు తురక వెం కన్న, కుటుంబ సభ్యులు కుంచపు వీరన్న,నాగమణి దంపతులు, రాయల రాంబా యి, తురక రమణ తదితరు లు పాల్గొన్నారు.




# రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావు నియామకం

నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమీషనర్ లు గా నలుగురిని సోమవారం నియమించింది. వీరిలో ఖమ్మం నగరానికి చెందిన పాండురంగ వెంకట శ్రీనివాసరావు (పీవీ శ్రీనివాసరావు) ఒకరు కావడం విశేషం. ఖమ్మం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు పివి శ్రీనివాసరావు చదువుకున్నారు. అనంతరం సిద్ధారెడ్డి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఆతరువాత న్యాయవిద్యను మధ్యలో ఆపివేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) విద్యార్థి ఉద్యమంలో పూర్తిస్థాయి నాయకుడిగా పని చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పి.డి .ఎస్ .యు ప్రధాన కార్యదర్శిగా. పనిచేశారు. అటుపిమ్మట టీవీ9 ఛానల్ లో తన జర్నలిజం ప్రస్తానాన్ని ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత టీ న్యూస్ ఛానల్ కి ఇన్ పుట్ ఎడిటర్ గా చాలా కాలం పని చేశారు. అదే సమయంలో బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్ల భద్రుల ఎమ్మెల్సీ స్థానం టికెట్ కోసం ఆయన ప్రయత్నించారు. ఆ టికెట్ ను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వేరొకరికి కేటాయించడంతో పివి శ్రీనివాసరావు కెసిఆర్ కి దూరమయ్యారు. ఆతర్వాత పీవీ శ్రీనివాసరావు బిగ్ టీవీ ఛానల్ లో సీఈవోగా బాధ్యతలు చేపట్టి ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి తన వంతు సహకారాన్ని అందించి విస్తృతంగా కృషి చేశారు. దీంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిజం అనుభవంతో పాటు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసినందుకుగాను పివి శ్రీనివాసరావుకి తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత అకాడమీ చైర్మన్ నామినేటెడ్ పదవి వస్తుందని అందరూ ఆశించారు. ఆ పదవిని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డికి దక్కటంతో ప్రస్తుతం పీవీ శ్రీనివాసరావుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించింది. పీవి శ్రీనివాసరావు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియామకం కావడం పట్ల నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు. అధ్యక్షుడు దేగల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి బైరం ప్రసాదరావు, సంఘం నాయకులు మెల్లచేరువు వెంకటేశ్వర్లు హర్షం ప్రకటించారు.

# నిరుపేద మహిళలకు రెండు కుట్టు మిషన్‌లు వితరణ

నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్తః



నేలకొండపల్లి గ్రామంకు చెందిన నిరుపేద మహిళలు కందికొండ లక్ష్మీ, తిరపతమ్మలకు ఖమ్మం రోటరీ క్లబ్ వారు రెండు కుట్టు మిషన్‌లను వితరణగా అందచేసారు. మంగళవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల నందు సదరు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లను నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వారం పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి**

**ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి**

**జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 13, ప్రభాత వార్త :**
ఇందిరా మహిళా డెయిరీ క్రింద జూలై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు. పాడి పశువుల మేత తయారు చేసేందుకు ఆసక్తి గల రైతులను గుర్తించి వారి భూములలో ఇతర పంటలు సాగు చేయకుండా అక్కడ పశువుల మేతను సాగు చేసేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు భూమి గుర్తించాలని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పాడి పశువు, రవాణా, భీమా ఖర్చు ఎంత అవుతుందో పరిశీలించి వివరాలు అందించాలని, వీటి ప్రకారం యూనిట్ కాస్ట్ నిర్దేశించి సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి వ్యాపారం, పశువుల కేర్ పై ఏపిఎం, డిపిఎం, సంబంధిత ఎంపీడీఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, రాబోయే వారం నుంచి వీటిని ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# క్షణం నిర్లక్ష్యం... శాశ్వత దుఃఖం

**- సురక్షితమైన డ్రైవింగ్.. సంతోషకరమైన జీవితానికి ఆధారం**

**- హెల్మెట్ ధరించండి.. మీ భవిష్యత్తును భద్రపరచండి**

**- కొత్తగూడెంలో సేఫ్టీ డ్రైవింగ్, హెల్మెట్ ప్రాముఖ్యతపై కార్మికులకు అవగాహన సదస్సు**




**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం కార్మికులకు సేఫ్టీ డ్రైవింగ్, హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్లు ఏ.ఉపేందర్ బాబు, టీ. అనిల్ కుమార్ హాజరయ్యారు. వర్క్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధుకృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్లు మాట్లాడుతూ... వర్క్‌షాప్ కార్మికులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అంతేకాకుండా, రాంగ్ రూట్‌లో వాహనాలను తిప్పకూడదని, వర్క్‌షాప్ నేషనల్ హైవే పక్కనే ఉండటం వల్ల రోడ్డు మలుపుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్డుపై వచ్చే వాహనాలను ఒకటికి రెండుసార్లు గమనించి, నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే యూటర్న్ తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, పూర్తి జాగ్రత్తతో వ్యవహరిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని వారు హితవు పలికారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా డ్యూటీకి హాజరై, క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ట్రిపుల్ డ్రైవింగ్ మరియు హెల్మెట్ ధరించకుండా డ్యూటీకి వస్తే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. "మన రక్షణ మన బాధ్యత, మన రక్షణ మన కుటుంబ భద్రత" అనే విషయాన్ని వారు స్పష్టం చేశారు. వర్క్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, కార్మికులందరూ యాజమాన్యం సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా , ఫోర్‌మెన్‌లు వెంకట్రామ్, రవి, రోషన్, భానుచందర్ మరియు అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.




# నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలి

**- కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం (పర్సనల్) కిరణ్‌కుమార్**

**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్‌లో కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్‌లో పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.... సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా మంగళవారం ఏడుగురుకి(7) (టికే ఎస్ డానియల్, జిడి.నీహారిక, కే.భార్గవి, సిహెచ్.స్వాతి, ఎస్.ఓం సాయి కుమార్, బి.శరత్ కుమార్, ఐ.రామ కృష్ణ) నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ.... కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి ఎండి ఎన్.బలరాం, డైరెక్టర్ (పా) శ్రీ కే.వెంకటేశ్వర్లుకు, ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ లు శ్యామ్ కిరణ్, జూనియర్ ఆసిస్టంట్ లు సాయి స్వప్నిల్, మోనిక, సింధు శ్రీ పాల్గొన్నారు.

# గైర్హాజరవుతున్న కార్మికులకు నేడు కౌన్సిలింగ్

**రుద్రంపూర్, మే 13 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్/డిపార్ట్మెంట్లలో విధులకు గైరహాజరవుతున్న కార్మికులకు ఈ నెల 14వ తేదీ బుధవారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో ఉన్న ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఉదయం 09.30 గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మస్టర్లు, అంతకన్నా తక్కువ మస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు కారణములైన తగు పత్రాలతో ఈ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.